Reg. No. 1118. 515727 విడిపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Thursday, 3-6-43 No. 53

ఆల్జీర్సులో ప్రతిష్టంభన

పాలకవర్గసభ్యులగూర్చి తగాదా

జిరా, డిగాల్ సంప్రదింపుల పరిణామం

లండను, జూను 2:—

ఆల్జీర్సురేడియోలో ఇట్లు ప్రకటింపబడెను —

కొత్త పరిపాలకకార్యవర్గములో ఇంకా ఇద్దరుసభ్యులు నియమింపబడవలసి యున్నారు. ఆ యిద్దరుసభ్యులు నియమింపబడువరకు ఆగకుండా, కొత్తకార్యవర్గము సమావేశమై వ్యవహరించవచ్చును, అని ఉభయులూ అంగీకరించారు. ఈ పరిపాలకవర్గమే ఫ్రెంచి సామ్రాజ్యానికంతకూ అధికారం వహించే పరిపాలక వర్గంగా ఉంటుంది ఈ విషయం లోకమంతటికీ వెల్లడింపబడును. ఈ ప్రభుత్వవర్గం తరఫున రాయబారు లెవరున్నూ ఇతర రాజ్యాలలో ఉండరు. గత రెండుదినములలోను జరిగిన చర్చలయందు ఉభయులకు మధ్య వివాదములు కలిగి ఏకాభిప్రాయం కుదరక సంప్రతింపులు స్తంభించెను. కాని

అడ్మిరలు ఫ్యూసెలీరుగారు ఆల్జీర్సు ప్రాంతానికి సేనాధిపతిగా నియమింపబడెను.

వివాదకారణం

ఆల్జీరియాలో గవర్నరుజనరలుగా నున్న పెరూటనుగారు ఆ పదవిలో ఉండకూడదని గాలీసేనాని వాదించెను. ఫ్రెంచి మొరాక్కో గవర్నరుజనరలుగా అగస్టునోస్సు ఉండరాదనియు ఫ్రెంచి పశ్చిమాఫ్రికాకు రెసిడెంటు జనరలుగా పీలీఫ్రాంకాం బ్రాయిసను ఉండకూడదనియు గాలీసేనాని తరఫున వచ్చినవారు వాదించిరి.

అందుకు జిరాసేనాని యిట్లు బదులు చెప్పెను —

వారిని రాజీనామా యివ్వవలసినదిగా కోరెదను, కాని, మనము కొత్తగా నియమించెడి పరిపాలక కార్యవర్గం ఆమలులోనికి వచ్చి వ్యవహారం సాగించేవరకున్ను వారందరూ రాజీనామాలు యిస్తారని ఎదురుచూడ నక్కరలేదు. ఈ కొత్త పరిపాలకకార్యవర్గంలో 6 గురు సభ్యులు నియమింపబడిరి ఈ 6 గురున్నూ కలిసి తమకు తోచిన మరొక ముగ్గురు సభ్యులను ఎన్నుకోవలెను. అంతవరకు, యీ కార్యవర్గము వ్యవహార నిర్వహణము సాగింపజాలదు ఫ్రెంచి ఉత్తరాఫ్రికా కంతకు జిరాసేనాని అధిపతిగా నుండును.

కాని యీ వాదన గాలీసేనాని పక్షమువారు అంగీకరించలేదు. "ఈ కార్యవర్గములో నీవు నేను, నాచే నియమింపబడిన ఇద్దరు సభ్యులు, నీచే నియమింపబడిన యిద్దరు సభ్యులు వెరసి 6 గురు సభ్యులు ఉంటారనిన్నీ, యీ ఆరు గురున్నూ కలిసి విధానముగా మరొక ముగ్గురు సభ్యులను ఎన్నుకోగలరనిన్నీ మిగిలిన ముగ్గురు సభ్యులు ఎన్నుకోబడువరకు ఆగకుండా 6 గురు సభ్యులు గల కమిటీ కార్యనిర్వహణం సాగించవలెననిన్నీ" ఇది వరలో గాలీసేనానికి జిరాసేనానిఉత్తరము వ్రాసియుండెను.

పై జెప్పిన ముగ్గురు ఫ్రెంచి గవర్నరు జనరల్సున్నూ రాజీనామా యివ్వకపోతే: యీ 6 గురు మెంబర్లు కమిటీ ఉత్తరువు జారీచేసి అధికారం చలాయింప సాగించినది. ఈ విషయంలో జిరాసేనానికీ గాలీసేనానికీ అభిప్రాయభేదం కలిగింది.

ఈ 6 గురు సభ్యులుగల కొత్తకార్యవర్గం అప్పుడే ఉత్తరవులు జారీచేస్తూ అధికారం చలాయింపవచ్చును అనేవిషయంలో గాలీసేనానికి జిరాసేనానికి అభిప్రాయభేదం కలిగింది. అందువల్ల చర్చలు స్తంభించినవి కాని యీతగాదా పరిష్కరించుటకు పిలైనదే.

పునస్సమావేశం

గురువారం ఉదయం 10 గంటలకు ఉభయసేనానులు తిరిగి సమావేశమగుచున్నారు.

పెరటూనుగారి రాజీనామా అనంతరం గాలీసేనాని కోరిక ప్రకారం మిగిలిన యిద్దరుకూడా రాజీనామా యిస్తే యివ్వవచ్చును. వారు విచీ ప్రభుత్వంతో కలిసి వ్యవహరించినవారు

పెరటూనుగారు తమ రాజీనామాను గాలీసేనాని పేర వ్రాసిపంపిరి. కొత్త పరిపాలకవర్గానికి గాలీసేనాని ప్రెసిడెంటుగా వ్యవహరించాయన్నాడు. గనుక ఆయన పేరపంపెను. పెరటూనుగారు సాధారణమైన పటాలపు కెప్టెనుగా పని చేస్తూ ఉంటానని వ్రాసిరి.

ఈ కొత్త కార్యవర్గానికి గాలీసేనానియున్నూ, జిరాసేనానియున్నూ ఒకరి తర్వాత ఇంకొకరు ప్రెసిడెంటుగా వ్యవహరిస్తూ ఉంటారని తెలియుచున్నది.

గాలీసేనాని ఉపన్యాసం

గాలీసేనాని బ్రిటిష్ అమెరికను పత్రికా ప్రతినిధులతో యిట్లు చెప్పెను:—

నేడు మనం ఉత్తరాఫ్రికాలో మకాం చేసియున్నాము. రేపు ఫ్రాన్సులోనే మార్సెల్సు రేవులో ఉండగలము. ఆమరునాడు స్యారిసు నగరంలోనే ఉండగలము. మనం ప్రస్తుత పరిస్థితులలోనే ఉత్తమమైనదానికి ప్రయత్నిస్తూ, చెడ్డదానిని నిర్మూలిస్తు ఉండాలి.

సంకర్ణ ఏకీభావం కలుగును

గాలీసేనాని జిరాసేనాని వీరిద్దరి పాలు రస్యము, ఆయికమత్యము ఏర్పడుచున్నది. ఈ సంప్రతింపుల విషయములో ఇదటి అమెరికను రాయబారియున్ను బ్రిటిషురాయబారియున్ను చాలా ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. యుద్ధానంతరం ఫ్రాన్సులో దేశమధ్యమందు తిరిగి యుద్ధం జరుగుటకంటె యిప్పుడే వాదప్రతివాదములతో వ్యవహార పరిష్కారం చేసికొనుట మంచిదని జేమ్సు వెల్లార్డుగారు అన్నారు.

రాజీరాయబారాలనిషేధం

బొగ్గుపనివారి సమ్మెవిషయమస్థితి

అమెరికాలో బొగ్గుఉత్పత్తితగ్గుననుభయం

వాషింగుటను, జూను 2:—

అమెరికా సం. రా. యుద్ధకార్మిక వ్యవహార పరిపాలకమండలివారు ఈ క్రింది రీతిగా నేడు ఉత్తరువు జారీచేసిరి:—

కార్మికులు తిరిగి పనిలో చేరేవరకు బొగ్గుగనుల ఖామందులు ఈ సమ్మెవ్యవహారంలో రాజీమార్గములనుగూర్చి కార్మికులతో చేయబడుచున్న సంప్రతింపులను చాలించవలెను.

కార్మికసంఘ నాయకుడగు జాన్ లూయీకి న్నీ, గనుల ఖామందులకున్ను పైరీతిగా యుద్ధకార్మిక వర్గమువారు తంతివార్తలను పంపిరి. సమ్మెలను చేయరాదనే ఒడంబడికకు విరుద్ధముగా యీ సమ్మె చేయబడెనని ఆ తంతివార్తలలో వ్రాయబడెను. ఈ విధంగా సమ్మెజరుచేసి ఒత్తిడిచేసి నిర్బంధించి వ్రాయించుకొన్న ఒడంబడికలను యుద్ధకార్మిక పరిపాలకమండలి అమోదింపజాలదు అని కూడా ఆ తంతివార్తలలో తెలియజేయబడెను. ఈ వ్యవహార విషయములో ఏమిచేయవలెనో నిర్ణయించవలసినదిగా ప్రెసిడెంటు రూజువెల్టుగారికి యావత్తు విషయములున్ను నివేదింపబడినవని కూడా ఆ తంతివార్తలలో కలదు.

రాజీసంప్రదింపులు నిలిపివేయబడెను

పైజెప్పిన తంతివార్త అందినతోడనే మధ్యాహ్నం 2 గంటలవరకు గనులఖామందులున్ను, కార్మికసంఘ ప్రతినిధులున్ను వేతనవిషయక సంప్రతింపు సమావేశమును ఆపివేసిరి. కార్మికులు తిరిగి పనిలో చేరేవరకు రాజీసభలు జరుపరాదని ఉత్తరువు చేయబడుటవల్ల ఆప్రకారము చేయబడెను.

ఉత్తరువున్యాయవిరుద్ధం

గనుల ఖామందులకున్నూ, కార్మికులకున్నూ రాజీకు దుర్ఘటకై జరుగుచున్న సంప్రతింపులను నిలిపి వేయవలెనని అమెరికా ప్రభుత్వ యుద్ధావసర కార్మిక వ్యవహార మండలి జారీచేసిన ఉత్తరువు చట్టవిరుద్ధమైనదని కార్మికసంఘ నాయకుడగు జాన్ గారు నేడొక ప్రకటనచేసిరి.

రూజువెల్టు స్వయంగా వ్యవహారములను ఆలోచించుట

న్యూయార్కు, జూను 2:—

అమెరికా స్వదేశాంగ వ్యవహారకార్యదర్శియగు హెరాల్డు ఇక్సుగారితోను, యుద్ధకార్మికవ్యవహార పరిపాలకవర్గమువారితోను బొగ్గుగనుల సమ్మెనుగూర్చి మాట్లాడుటకు నేటిసాయంకాలం వైటుహౌసుకు ఆహ్వానించిరి.

వాషింగుటను, జూన్ 2:—

8½ లక్షలమంది బొగ్గుగనుల పనివాండ్లు నేడు సమ్మెచేసియున్నారు. ఈ సమ్మెతగాదాను పరిష్కారం చేయుటకై వాషింగుటను నగరంలోనున్, న్యూయార్కు నగరంలోను సంప్రతింపుసభలు జరుగుచున్నవి. చిట్యూమినసు బొగ్గుగనుల పనివాండ్ల సమ్మె విషయమై వాషింగుటను నగరంలో సంప్రతింపులు జరుగుచున్నది. ఆంత్రసైటు బొగ్గుగనుల సమ్మెవిషయమై, న్యూయార్కు నగరంలో సభ జరుగును.

ఉత్పత్తి తగ్గుననుభయం

అమెరికా సం॥ రా॥ ఉక్కు ఇనుము ఫ్యాక్టరీల కంపెనీ తరఫు ప్రతినిధి నేడిట్లు చెప్పెను:—

ఈ సమ్మెవల్ల ఇనుము ఫ్యాక్టరీలలో తయారగు సరకు మూడు నాలుగు రోజులలో చాలా తగ్గిపోవును. తదితర ఉక్కు ఇనుము ఫ్యాక్టరీల ప్రతినిధు లిట్లు చెప్పిరి.

చాలా మిల్లులలో ఉత్పత్తి యీ వారంలో నాలుగోవంతు తగ్గిపోవును. వచ్చే వారంలో ఉత్పత్తి సగం తగ్గిపోవును.

అమెరికా స్వదేశాంగ కార్యదర్శియగు ఇక్సుగారి అంచనా ప్రకారంగా ప్రస్తుతం భూమిలోనుంచి త్రవ్వి ఎత్తబడి నిల్వలలో నున్న బొగ్గు 49 రోజులవరకు మాత్రమే సరిపోవును.

కొన్ని అనవసరమైన రైళ్లను నడిపించకుండా ఆపివేయవలెనని అప్పుడే ఆలోచిస్తున్నారు. దేశమంతటను విద్యుచ్ఛక్తి సప్లయి తగ్గించి దీపాలు తగ్గించవలెనని కూడా ఆలోచిస్తున్నారు.

మరికొన్ని గనులకు సమ్మె వ్యాపించెను

న్యూయార్కు, జూను 3:—

ఇల్లినాయిలోని, గిల్లెస్పీలోని 5 బొగ్గుగనులలోని 2,200 పనివాండ్లు నేడు కొత్తగా సమ్మెలో చేరిరి.

రష్యాలో జర్మని దండయాత్ర

సోవియటు విమాన సంరంభంవల్ల ఆగిపోయినది

మాస్కో, జూను 2:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి చాలా ముఖ్యమైనసంగతిని బయటపెట్టెను. రష్యాలో మేనెలలో విజృంభించుటకు సంకల్పన్నాహములు చేసికొనియు ఎందుకింతవరకు జర్మనీ దెబ్బకొట్టకుండ ఊరకున్నది అను ప్రశ్నకు అతనుపంపిన వృత్తాంతములో సమాధానముకలదు.

మే నెలలో పెద్ద ఎత్తున పురోగమనము సాగించునిమిత్తం జర్మనులు బ్రియాన్స్కు మొదలగు కొన్ని కేంద్రములలో టాంకులను విమానములను సైనికులను లెక్కలేకుండ చేర్చియుంచిరి. కాని ఆసంగతి తెలిసిన రష్యనులు తమ విమానములను మొత్తములుగా పంపి ఆ కేంద్రములపై బాంబులు వేయుచువచ్చిరి. అందువల్ల సర్వసిద్ధముగా నున్నప్పటికి జర్మను బలములు పెద్దయుద్ధమునకు పెట్టుకొన్న లగ్నము ఎప్పటికప్పుడు మారిపోవుచువచ్చెను. మే నెల రెండవపక్షమున శత్రువు తనబలములను మరల కూడతీసికొని సమరోన్ముఖుడయ్యెను. అందుకని రష్యను విమానములను మరల దాడులు ప్రారంభము చేసెను.

శత్రువిమానదాడులు

ఎదిరివిమానములను నాశనము చేసి తమ ఆధిక్యతను స్థాపించుకొనుటకు ఉభయుల విమానదళములును గట్టి ప్రయత్నము చేయుచున్నవి. జర్మను విమానములు ఊరికే ఉన్నవనితలపగూడదు. సోవియటు సైనిక కేంద్రములపైనను రోడు రైలుమార్గముల మీదను అనేకదాడులు జరుపుచువచ్చెను. రష్యనులు ముఖ్యపట్టణమగు మాస్కోపైన ఈసారి మరల విమానదాడులు జరుగవచ్చునని మాస్కోలో ప్రచురింపబడు బాల్టిక్ అను పత్రిక హెచ్చరించుచు ఇది వరకుకన్న యీ తేప మాస్కోవాసులు యెక్కువ ధైర్యస్థయిర్యములను కనబరచవలెనని ప్రబోధించినది.

వేసవికాలపు మహాయుద్ధము ఇంకను రష్యాలో మొదలుపెట్టక పోయినప్పటికిని కాకససులో క్యూబాన్ ప్రదేశములో జరుగుచున్న పోరాటము అందుకు ఉపక్రమణికగా భావించవచ్చును. క్యూబాన్ యుద్ధము ఇంకను ముదురుపాకమునకు రాలేదు. ఇకముందు వచ్చును.

మాస్కో రంగములో ఉభయపక్షములును కట్లు విప్పుకొని తెగబడుటకు కాట్లకుక్కలవలె వేచియున్నవి.

రష్యనులు విజయమునకు పునాదివేసిరి

యుద్ధము స్తంభించియున్న ఈ వ్యవధిని బీరు పోనీయక రష్యనులు సకల సన్నాహములూ నరించి విజయమునకు చక్కని పునాది వేసిరనియు నేడోరేపో బ్రిటను యూరోపుపై దండెత్తి జర్మనీకి రెండవరంగము కల్పించునను భావము వారిలో ఉత్సాహము న్యాయింపజేసినదనియు అమెరికను రేడియో వ్యాఖ్యాతలు చెప్పిరి.

కాకససురంగం - రష్యనుల ఉద్ధతి

నిన్న కాకససురంగంలో క్యూబాన్ ప్రదేశమున క్రొత్త సోవియటు సేనలు వచ్చుటవల్ల క్రొత్తగా పెద్దయుద్ధము బయలుదేరినట్లు జర్మను రేడియో వెల్లడిచేసెను. ఇక్కడజర్మనుల తిరుగుదాడులను నుల్లించినట్లు శత్రుఫిరంగి స్థానములలో కొన్నిటిని గుండ్లవల్లను బాంబులవల్లను నాశనము చేసినట్లును సోవియటుప్రకటన ఎరిగించుచున్నది

యూక్రేనురంగం

యూక్రేనులో లిసిచాన్స్కు ప్రదేశములో జర్మనుపటాలమును రష్యనులు తుడిచివేసిరి. ఒకవిమానాశ్రయములో 14 శత్రు విమానములు దాడులవల్ల నాశన మయ్యెను.

యూక్రేనుకు ఉత్తరమున సెవెస్కువద్ద 25 గూడ్సుబళ్లు జర్మనులని సోవియటు ఫిరంగిగుండ్లు ఫలితంగా ధ్వంసమయ్యెను.

లాట్వియాపైన సోవియటు విమానదాడి

రష్యనులు జర్మనుఆక్రమితమగు రష్యా మీదనేకాక, తాము వెనుక ఆక్రమించి ఆనుధ్య పోగొట్టుకొన్న బాల్టిక్ దేశముల పైకి కూడ తమ విమానములను పంపుచున్నారు. లాట్వియాలో రీగాకు 150 మైళ్ల తూర్పునగల రెషిట్సా మొన్న రష్యను విమానదాడికి గురియైనది. మాస్కో-రీగా రైలుమార్గమును లెనిన్గ్రాదునుండి పోలాండు ముఖ్యపట్టణమగు వార్సాకుపోవు రైలుమార్గమును ఈ చోటనే కలియుచున్నవి.

కుర్స్కుపైన 500 జర్మను విమానాలు

మాస్కో, జూన్ 2:—

కుర్స్కుపట్టణముపైన 5 వందల జర్మను విమానాలు బుధవారంనాడు దాడి సాగించెను. ఈ సంగతి రష్యను రేడియోవల్ల తెలియవచ్చినది. 123 జర్మను విమానములు నాశనమైనవి. 30 రష్యను విమానములు కూలెను. పట్టణమునకు బాగా నష్టము కలిగినట్లే తెలియుచున్నది.

జర్మనీపై 12500 టన్నుల బాంబులు

లండను, జూను 2:—

మేనెలలో జర్మనీపైన 12500 టన్నుల బాంబులను బ్రిటిషు విమానములు పడవేసినట్లు పార్లమెంటు కామన్సు సభలో విమానశాఖ సహాయ కార్యదర్శి బాల్డ్రు ప్రభువు ప్రకటించెను. ఇంతకన్న ఇంకను యెక్కువ బాంబులు వేయుసంకల్పమును వెల్లడించెను.

ఆక్రమిత ఫ్రాన్సుపైనను జర్మనీపైనను బ్రిటిషువిమానములు నిన్న బాంబులువేసెను.

నౌకానష్టాల తగ్గుదల

యూబోట్లముంపు పెరుగుదల

మంత్రి అలెగ్జాండర్ ప్రకటన

లండను, జూను 2:—

బ్రిటిషునౌకాశాఖామంత్రి ఎ. వి. అలెగ్జాండర్ గారు నౌకానష్టాలు, యుబోట్ల నాశనాన్ని గూర్చి కామన్సుసభలో ఇట్లు చెప్పారు.

గతమాసం యుబోట్ల నాశనానికి మంచిదైంది. మే మాసంలో యుద్ధంలోకి తెచ్చిన యుబోట్లను మించి వాటి నష్టాలున్నాయి ఐనకటి సాలుతో పోల్చిచూస్తే ఈసాలు మొదటి రెండుమాసాల్లో మన వర్తక నౌకలన నష్టాలు తగ్గినవి. గత పన్నెండుమాసాల్లో అదివరకు యుద్ధంలో ఎరుగనంతగ జలాంతర్గాములు నశించినవి. గత సాలుతో పోల్చిచూస్తే ఆరు మాసాల్లో 100 కి 25 పాళ్లు మన నష్టాలు తగ్గినవి.

వివరాలు

మార్చిలో మాట్లాడినపుడు డిసెంబరు జనవరి ఫిబ్రవరిలో మన నష్టాలు తగ్గినవని చెప్పియున్నాను. అనేకకారణాలవల్ల మార్చి మాసం చాలా గొడ్డుదైంది. యుద్ధంలో ఇదే అధ్వాన్నమాసం అని అనను. అమెరికా అనుదినమూ ఉత్పత్తిని పెంచటంవల్ల మొత్తానికి నష్టపోయిన నావలకన్న నిర్మించిన నావలు హెచ్చుచున్నాయి, లేక నష్టాలు తగ్గటానికి మనరక్షణనావల విమానాల ఉత్పత్తి, సిబ్బంది పహరా హెచ్చుటయే కారణం. గత రెండుమాసాల్లో అట్లాంటిక్ రంగంలో శత్రు యుబోట్లు అంతగా కనిపించటంలేదు. దీనికి మరదెబ్బ బాగా తగలటమే కారణంగా కనిపిస్తోంది. దీనికితోడు జలాంతర్గాముల నిర్మాణశాలలపై మనం బాంబులు నిరంతరం వేస్తూయుండటంవల్ల క్రొత్తవిగూడా అంతగ ఉత్పత్తి కావడంలేదు. కాలంగడచినకొద్దీ బాంబుల ఫలితం బాగా తెలిసిరాగలదు.

హెచ్చరిక

ఇకముందు హెచ్చునష్టాలు మనకు కలుగవచ్చు దెబ్బలు తగలవచ్చునని హెచ్చరిస్తున్నాను. ఈ స్థితిని మార్చుటకు శత్రువు బ్రహ్మాండమైన ప్రయత్నాలు చేయవచ్చు. నేను చెప్పిన విషయాలవల్ల పరిస్థితులు మనకు అనుకూలంగా ఉన్నట్లు కనిపింపవచ్చు. ఏప్రిల్లో మన నౌకలు సముద్రంపై తక్కువగా తిరగటంవల్ల నష్టాలు తగ్గినవని శత్రువు చెప్పేమాట చాలాతప్పు. 1942 మొదటి నుంచి మాస్తే గత మాసంలోనే మన దినమతులు హెచ్చుగనున్నవి.

బర్మా యుద్ధం

కాలిమియోపై మిత్ర విమానదాడి

బర్మాలో ముఖ్యమైన వంతెన నాశనము

ఢిల్లీ, జూన్ 2:—

"బర్మాలో ఆరకానులో జోరున వర్షములు కురియుచున్నవి. కనుక పోరాటము లేదు.

జపానువారాక్రమించుకొన్న కాలిమియో పట్టణముమీదను, పరిపరములమీదను బ్రిటిషు ఫ్లైట్లీ బాంబరు విమానములు నిన్న బాంబుపరంపరలను ప్రయోగించెను. మబ్బుగానుండుటచేత ఇందువల్ల యెట్టి ఫలితము కలిగెనో వివరముగా తెలిసికొనుటకు వైమానికులకు వీలుకలుగలేదు. మధ్యాహ్నం కాలిమియోకు పడమర జపానుసైనికులన్న గుడిసెలకును వారివిమాన విధ్వంసక ఫిరంగులకును బాంబులవల్ల యెక్కువ నష్టము కలిగినది." అని మిత్రమండలివారు వెలువరచిన ప్రకటనలో కలదు.

వంతెన విధ్వంసము

మిత్రవిమానములు బర్మాపైన ఎక్కువగ విహారము సలిపినవి. బర్మానుండి చైనా రాష్ట్రమగు యూనానిలో జపాను సేనకు సప్లయిలు పోవుటకు వీలుగా లోయింగు వద్ద షెల్వీనదిపైనున్న వంతెన బాంబులవల్ల చాలావరకు పాడైనది. ఇది శత్రువుకు చాలా గొప్పనష్టము.

మాండలేలో శత్రుస్థావరములకు దెబ్బలుతగిలెను. బర్మాలో రైలుమార్గములను పెట్రోలు యుద్ధసామగ్రి నిలువలను ధ్వంసముచేయుట ముఖ్యకార్యముగా పెట్టుకొన్న మిత్రవైమానికులు వాటిమీద బాంబులు వేసిరి.

మిత్రసైనికుల కెక్కువ సౌకర్యములు

ఇండియా తూర్పుభాగమున నున్న మిత్రసైనికులకు సంగీతపు కచ్చేరీలు మొదలగు సౌకర్యము లెక్కువగా ఏర్పాటు చేసెదరు. చాలామంది బ్రిటిషు సైనికులకు మంచి ఇరుసుపొరుసు గల చిన్నఇళ్లు బసలుగా ఏర్పాటరుసు వీలైనంతవరకు సైనికులకుఇటి సౌకర్యములు కల్పించుట ఉద్దేశ్యము. ప్రజలు సైనికులకు ఆతిథ్య మొసగుటకు చూపు ఉత్సాహము పూర్తిగా వినియోగించుకొనబడును.

పాంటిలేరియాపై మిత్ర నౌకాదళ విజృంభణ

ఇటలీపడుచున్న అవస్థ

ఒక్కవారంలో 30 లక్షలపౌండ్ల బాంబులు

లండను, జూను 2:—

ఇటలీ సమీపమున నున్న ఇటాలియను ద్వీపము పాంటిలేరియాపైన మే 30, 31 వ తేదీలలో ఒకమారును, జూను 1 వ తేది ఒకమారును మిత్రమండలి యుద్ధనౌకలు దాడిగావించి ఫిరంగి గుండ్లు ప్రేల్చినట్లును అందువల్ల ఆ దీవిలోని శత్రు సైనికావాసములును ఫిరంగి పంక్తులును పాడైనట్లును, ప్రతిఘటనము లేకపోవుటచేత మిత్రయుద్ధనౌక ఒక్కటియైనను నష్టము కాకట్లును మిత్రమండలి ప్రకటన నేడు వెల్లడి చేసినది.

పాంటిలేరియాను నిన్న మిత్రవిమానములు బాంబులు వేయకుండ వదలిపెట్టలేదు.

వారంలో 30 లక్షల పౌండ్ల బాంబులు

28 వ తేదీతో అఖరైన వారములో 30 లక్షల పౌండ్ల బాంబులు ఇటలీ మీదను ఇటాలియను దీవులమీదను ఉత్తరాఫ్రికానుండి బయలుదేరిన మిత్రవిమాన దళములు పడవేసినట్లు రాయిటరు, ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు. ఇదివాలా భీకరమైన పరిస్థితి.

నిన్న ఇటలీలో పావోలా పట్టణము బాంబులకు గురియైనది.

సార్డీనియా

నిన్న సార్డీనియా ఈశాన్య భాగంలో ట్రిరనోవా రేవుమీదను సార్డీనియా వాయవ్యభాగమున పోర్టోటారిస్ మీదను మిత్రవైమానికులు బాంబులు వేయగా టెర్రనోవాలో రెండు శత్రునావలు మండిపోయెను, పోర్టోటారిసులో రెండు శత్రునావలు పూర్తిగా పాడయ్యెను. దక్షిణ సార్డీనియాలో పోర్టోరోమాకు ఎక్కువ నష్టము కలిగినది.

సిసిలీలో

జల విమానాశ్రయమునకు దెబ్బ

సిసిలీ వాయవ్యభాగమున బాలిస్ట్రాకు వంతెనయు, సిసిలీ పడమటన స్టాన్లీ దీవిలోని జల విమానాశ్రయమును చాలా బాంబులను ఆకర్షించెను. చాలా ఇటాలియను జల విమానములు చెడిపోయినవి.

రుమేనియాలో హిట్లరుకు ప్రాతికూల్యం

ఇస్తాంబుల్, జూన్ 2:—

రుమేనియారాజు మైకేలుకును ప్రధానిఆంటోనెస్కూగారికిని సంబంధాలు చాలా చెడినదనియు కాన్‌స్టెంటనుండి యిక్కడ వచ్చిన ఒక ప్రయాణికుడు తెలిపెను. తూర్పురంగం యుద్ధఉధృతి కొంత తగ్గినతోడనేరుమేనియా హంగరీల మధ్య సమస్యలు పరిష్కరింపబడునట్లును అందుకు ప్రతిఫలముగా రుమేనియానుండి రష్యాకు జర్మనుల సహాయార్థం ఎక్కువసేన పంపుటకు వెనక ఆంటోనెస్కూగారు హిట్లరుతో ఒప్పుకొని యుండిరి. ఇపు డాసన్యలు పరిష్కారం కాకున్నందుకు ప్రజలు సణుగుచున్నారు. రష్యాకు సేనలపంపుటకు రుమేనియారాజు యిష్టపడుటలేదు. మిత్రరాజ్యాలు గెలుచుననే భావం ప్రజలలో కలదు.

ఇటలీలో దండయాత్రభయం

జిబ్రాల్టరువద్ద మిత్రనౌకాదళ సమీకరణం

లండను, జూను 1:—

ఇటలీ సరిహద్దులవద్ద నున్న డెయిలీ మెయిలు పత్రికయొక్క ప్రత్యేక విలేఖరి ఆపత్రికకు ఇట్లువ్రాసెను.

మిత్రమండలి బ్రహ్మాండమైన సన్నాహములతో ఇటలీమీదకు దండెత్తునని ఇటలీలో వదంతులు విపరీతంగా వ్యాపించి ప్రజలు భయకంపితులగుచున్నారు. ఇటలీలో ఏప్రాంతమందైనను మిత్రసేనలు దిగవచ్చునను కొనుచున్నారు. ఇటలీప్రభుత్వం స్వదేశరక్షణకొరకై చేసిన బందోబస్తులు చాలవని అనుకొనుచున్నారు.

మిత్రనావల సమీకరణ

జిబ్రాల్టరు వద్ద మిత్రమండలి 146 వర్తక నావలను చేర్చియుంచెనని స్పెయిన్‌నుండి వార్తలు వచ్చుచున్నవి.

జనరలు రోసి బర్తరపు

డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రికయొక్క సైనిక వ్యవహార విలేఖరియగు మార్టిన్ రిచర్డ్సు గారిట్లు వ్రాసిరి:—

ఇటలీ సైనిక శాఖాధిపతియగు జనరలు రోసీగారు బర్తరపు చేయబడిరి. చాలా దూరం విస్తరించి వ్యాపించి యున్న ఇటలీయొక్క కోస్టా ప్రాంతమంతటను ఇటాలియను సేనను పదజల్లినట్లుగా ఉంచుటవల్ల ఆ సేన పల్చబడినదై శత్రువు దండెత్తి వచ్చినప్పుడు సమర్థంగా యెదిరింపజాలదని జనరలు రోసీగారు మనసులోనికి సలహా యిచ్చియుండవచ్చును. ఆ సలహాలు మనసులోనికి సమ్మతముగా లేనందున జనరలు రోసీ బర్తరపు చేయబడియుండవచ్చును. వారి స్థానే జనరలు గోటా గారు నియమింపబడిరి. ఇతడు మనసులో నీతో ఏకీభవించుచుండవచ్చును.

ఇటాలియను ప్రభుత్వ ప్రకటన

రోము, జూన్ 2:—

నేడు ఇటాలియను ప్రభుత్వ మిట్లు ప్రకటించెను:—

పాంటిలేరియా దీవిమీద పరుసగా పెక్కుమార్లు విమానదాడులు జరిగెను. చాలా తీవ్రనష్టము కలిగింది.

చైనా అధ్యక్షుని ఆరోగ్యము

చుంకింగు, జూను 2:—

చైనా అధ్యక్షుడు లిన్ సెన్ గారి ఆరోగ్యము కొంత అభివృద్ధి సూచిస్తున్నది. మే 12 వ తేదీని సంభవించిన పార్శ్వపు వాయువు కొంత తగ్గుచున్నది.

మిత్రదండయాత్రకు నౌకలు

స్టాక్‌హోం, జూను 2:—

మిత్రదండయాత్రనౌకలు ప్రతి మధ్యధరారేవులో సమూహములుగా చేర్చబడుచున్నవని జర్మను పత్రికల వార్తలు తెలుపుచున్నవి.

నైరుతి పసిఫిక్ :

గాలిలో పగులు బాంబులు

మిత్రవైమానికులుకూడ ఎక్కువగా వాడుచున్నారు

సిడ్నీ, జూను 2:—

నైరుతి పసిఫిక్ ప్రాంతమున న్యూగినీలో మిల్నేబేమారెస్బీల మీద బాంబులు వేయునపుడు ఏప్రిలుమాసమున జపానువైమానికులు గాలిలో పగులు బాంబులు విరివిగా ప్రయోగించిరి. భూమికి నూరడుగులు ఎత్తుననే పగిలి నాలుగుప్రక్కలకు చెదిరిన తునుకలు నేలమీద నున్న వారిపైపడి భీభత్సముగావించెను ఒక్కొక్క బాంబు 250 పౌండ్ల బరువుండెను. మేనెలలో మిత్రవైమానికులును ఇట్టి బాంబులనే కట్టించిరి. కాని వీరి బాంబు లొక్కొక్కటి 2 వేల పౌండ్లు బరువునవి. గాలిలో బాంబు పేలగానే ఆ విసురుకే క్రింద నున్నవారు మరణింతురు. గోతులలో దాగికొన్నవారికి ఎట్టిభద్రతయు లేదు. బాంబు కొన్ని వందల తునుకలుగావిచ్చి సర్వనాశనమొనర్చి క్రింద పడును. కనుక గోతులు కూలుటయు గోతులలో నున్నవారు మరణించుటయు జరుగును.

ఆట్టాలో శత్రుసంహారసంఖ్య

వాషింగుటను, జూను 2:—

మే 10 వ తేది అర్ధరాత్రివరకు ఆట్టాలో మరణించిన జపాను సైనికుల సంఖ్య 1500 అని అమెరికను ప్రకటన లెక్కతేల్చినది ఇంకను అక్కడక్కడ మిగిలియున్న జపాను సైనికులను తుదముట్టించుచున్నారు.

ఇటాలియాపై మిత్ర విమానదాడి

బర్మాలో ముఖ్యమైన వంతెన నాశనము

ఢిల్లీ, జూన్ 2:—

"బర్మాలో ఆరకానులో జోరున వర్షములు కురియుచున్నవి. కనుక పోరాటము లేదు.

జపానువారాక్రమించుకొన్న కాలిమియో పట్టణముమీదను, పరిపరములమీదను బ్రిటిషు ఫ్లైట్లీ బాంబరు విమానములు నిన్న బాంబుపరంపరలను ప్రయోగించెను. మబ్బుగానుండుటచేత ఇందువల్ల యెట్టి ఫలితము కలిగెనో వివరముగా తెలిసికొనుటకు వైమానికులకు వీలుకలుగలేదు. మధ్యాహ్నం కాలిమియోకు పడమర జపానుసైనికులన్న గుడిసెలకును వారివిమాన విధ్వంసక ఫిరంగులకును బాంబులవల్ల యెక్కువ నష్టము కలిగినది." అని మిత్రమండలివారు వెలువరచిన ప్రకటనలో కలదు.

వంతెన విధ్వంసము

మిత్రవిమానములు బర్మాపైన ఎక్కువగ విహారము సలిపినవి. బర్మానుండి చైనా రాష్ట్రమగు యూనానిలో జపాను సేనకు సప్లయిలు పోవుటకు వీలుగా లోయింగు వద్ద షెల్వీనదిపైనున్న వంతెన బాంబులవల్ల చాలావరకు పాడైనది. ఇది శత్రువుకు చాలా గొప్పనష్టము.

మాండలేలో శత్రుస్థావరములకు దెబ్బలుతగిలెను. బర్మాలో రైలుమార్గములను పెట్రోలు యుద్ధసామగ్రి నిలువలను ధ్వంసముచేయుట ముఖ్యకార్యముగా పెట్టుకొన్న మిత్రవైమానికులు వాటిమీద బాంబులు వేసిరి.

మిత్రసైనికుల కెక్కువ సౌకర్యములు

ఇండియా తూర్పుభాగమున నున్న మిత్రసైనికులకు సంగీతపు కచ్చేరీలు మొదలగు సౌకర్యము లెక్కువగా ఏర్పాటు చేసెదరు. చాలామంది బ్రిటిషు సైనికులకు మంచి ఇరుసుపొరుసు గల చిన్నఇళ్లు బసలుగా ఏర్పాటరుసు వీలైనంతవరకు సైనికులకుఇటి సౌకర్యములు కల్పించుట ఉద్దేశ్యము. ప్రజలు సైనికులకు ఆతిథ్య మొసగుటకు చూపు ఉత్సాహము పూర్తిగా వినియోగించుకొనబడును.

రుమేనియాలో హిట్లరుకు ప్రాతికూల్యం

ఇస్తాంబుల్, జూన్ 2:—

రుమేనియారాజు మైకేలుకును ప్రధానిఆంటోనెస్కూగారికిని సంబంధాలు చాలా చెడినదనియు కాన్‌స్టెంటనుండి యిక్కడ వచ్చిన ఒక ప్రయాణికుడు తెలిపెను. తూర్పురంగం యుద్ధఉధృతి కొంత తగ్గిన

EDUCATIONAL

Govt. Industrial School, Bellary.

APPLICATIONS ARE INVITED UPTO 25th June 1943 from candidates who seek admission in the school to undergo training in the following courses.

1. General Mechanics course 5 years.
2. Cabinet making course.....5 years.

Pupils will be paid wages on the scale approved by Government. For abridged prospectus and application form, apply to the Superintendent of the School.

టెండరు నోటీసు

ఇందుమూలముగా తెలియజేయున దేమనగా, 1943-44 సం॥కు తూర్పు గోదావరిజిల్లాబోర్డును సంబంధించిన అచ్చు చేయు పనికి కాకినాడ జిల్లాబోర్డు ప్రెస్ డెంటుగారికి ది 10-6-1943 తేదీ సాయంకాలము 5 గంటలలోపున చేరునట్లు సీలు వేసిన టెండర్లు పిలువబడినవి.

టెండరు మరతులు వగైరా వివరములు జిల్లాబోర్డు ఆఫీసులో ఆఫీసు ఉన్నరోజులలో అడిగి తెలుసుకొనవచ్చును.

(సం.) బి. బి. సర్వారాయడు,
ప్రసిడెంటు జిల్లాబోర్డు తూర్పుగోదావరి

ప్రకటన

శ్రీ బాలకోటేశ్వరస్వామి వారి ప్రతిష్ఠామహోత్సవము (చుండూరు)

త్రైనాలితాలూకా చుండూరుగ్రామ సమీపమున 30-5-43 తేది ఉదయం గం. 8-26 నిమిషములకు శ్రీశ్రీశ్రీ జగద్గురు బోధానంద మహర్షులవారి అధ్యక్షతన శ్రీ బాలకోటేశ్వరస్వామివారి ప్రతిష్ఠయు, సమీపశిఖరప్రతిష్ఠయు, ధ్వజప్రతిష్ఠయు నాచేతనున్నూ, పెద్దనందిప్రతిష్ఠ శ్రీమోదుగుల అప్పిరెడ్డిగారిచేతనున్నూ, చిన్తనందిప్రతిష్ఠ శ్రీమతి ఈమని బసవమ్మగారిచేతనున్నూ, నవగ్రహములప్రతిష్ఠ శ్రీవుయ్యూరు వెంకటరత్నంగారిచేతనున్నూ, సుబ్బారాయుడుప్రతిష్ఠ శ్రీ వుయ్యూరు వెంకటరెడ్డిగారిచేతనున్నూ జరుపబడినవి. శ్రీ బాలకోటేశ్వరస్వామివారి పేరిట శ్రీమోదుగుల లక్ష్మారెడ్డిగారిచే వృషోత్సర్జనము గావింపబడెను. ఉత్సవవిగ్రహములు, నాగాభరణము, కిరీటమువగైరాలు శ్రీతిప్పిరెడ్డి అప్పిరెడ్డిగారు సమర్పించిరి. శ్రీ బాలకోటేశ్వరస్వామివారి ప్రతిష్ఠానందర్భంలో బీదలఅన్నదానంనిమిత్తం శ్రీతమ్మ పుట్టారెడ్డి (వలికేరు) గారు 100 బస్తాల బియ్యము సమర్పించిరి. వివిధగ్రామములనుండి 50,000 ల మంది ప్రజలు తండోపతండములుగా వచ్చిరి. ఉదయము మొదలు రాత్రివరకు అన్నివర్ణములవారికిని అన్నదానము గావింపబడెను. రాత్రికి శ్రీస్వామివారికి కల్యాణమహోత్సవము గావింపబడినది. ఆసందర్భంలో శ్రీ బాలకోటేశ్వరస్వామివారికి నిత్యనైవేద్య దీపారాధన పుస్తకములు వగైరాలనిమిత్తం నాచే 1 యకరం మాగాని భూమియు, శ్రీ తమ్మ పుట్టారెడ్డి (వలికేరు) గారిచే 1 యకరం మాగాని భూమియు, శ్రీ కొత్రపాటి వెంకటరెడ్డిగారిచే 1 యకరం మాగాని భూమియు, శ్రీ కారుమూరు శేషిరెడ్డిగారిచే 1 యకరం మాగాని భూమియు, శ్రీ తిప్పిరెడ్డి అప్పిరెడ్డిగారిచే అరయకరం మాగాని భూమియు సమర్పింపబడినది.

ఇట్లు,
గాదె నాగభూషణరెడ్డి,
శ్రీ బాలకోటేశ్వర దేవస్థానం ధర్మకర్త.
చుండూరు
31-5-43

రూ. 50 బహుమతి

శక్తివంతమైన సిద్ధయంత్రము

1. వశీకరణయంత్రము:—స్త్రీపురుష యువతీయువకులు పడ్డ పక్షులవలె పడుదురు. వెల రూ. 3/15/-

2. లక్ష్మీయంత్రము:—దుష్టగ్రహములకు పాపగ్రహములు, నీరు గొడ్డుతనము ఉద్యోగం వచ్చుట లేయు మ. ఉద్యోగులకు ప్రమోషన్ కలిగించును, వ్యాపారంలో లాభం కల్గించును. బాలర్జీ లక్షణం వెల రూ. 4/15/-

ఈ యంత్రాలు శాస్త్రముక్తమైనవి. వశీకరించబడి కష్టపడుచున్నవారు బాధపడుచున్నవారు. బాధపడుచున్నవారు బాధపడుచున్నవారు. బాధపడుచున్నవారు బాధపడుచున్నవారు. బాధ

బల్లారిలో విపరీతధరలు

తగువర్క తీసికొనవలెనని అధికారులకు విన్నపము

(మా విలేఖరుల వద్దనుండి)

బల్లారి, జూన్ 1:—

సాంబమూర్తి మైదానమున నిన్న జరుగిన బహిరంగసభలో, బల్లారి మార్కెట్లులో ప్రధాన ఆహారపదార్థములు కరువై, విపరీత ధరల కమ్ముబడుచున్న వనియూ, అధికారులు వెంటనే తగువర్క తీసికొనవలయునని చూ తీర్మానములు గావింపబడెను.

బి. వెంకోబరావుగారు అధ్యక్షత వహించిరి. ఎ. హిరాస్వామి, రాజగోపాలశెట్టి మొదలగువారు మాట్లాడిరి.

ఒక కనస్యూమర్స్ సంఘము స్థాపింపబడి కలెక్టరుదగ్గరకు రాయబారము పంపుటకు తీర్మానింపబడెను.

విజయనగరంలో బియ్యం కరవు

విజయనగరం, మే 31:—

15 దినములనుండి బియ్యం పట్నంలో ఎక్కడా సంతృప్తికరముగ కొరకలేదు. ప్రభుత్వం కొరకకపుడిపోలో శేరు 1 కి 0-4-0 చొ॥ అమ్ముచున్నారు. కూలిప్రజలకు శేరుబియ్యమునకు పావు ఇవ్వకుండుటవలన వారు చాల ఇబ్బందిపడుచున్నారు. విశాఖపట్నంజిల్లా గ్రామపరిశ్రమ సంఘం (వాల్తేరుశాఖ) వారు దంపుడుబియ్యం కొద్దినే అమ్ముచున్నారు. కాని విరివిగా సద్దలేకున్నారు. చుట్టుప్రక్కల చాకళ్లు మంగళ్లు, లెడ్డిపనివారు, మోతలు మోయుప్రజలు సుమారు 10 వేల మంది ఈ పట్నంలో ఏరోజుకారోజు భత్యము చేసికొనుచుండుటచే ధాన్యం కరువువలన మిక్కిలి బాధపడుచున్నారు. వృద్ధులు నలుమందుకై బాధపడుచున్నారు. చిల్లర వస్తువులు కొనుక్కొనుటకు చిల్లరలేనందు వల్ల వాటాల చిక్కుగానున్నది.

జిల్లా సరిహద్దు గ్రామస్థుల ఇబ్బంది

మే 31:—తుని గ్రామంవద్దవున్న తాండవనది అవతలదరి విశాఖపట్నం జిల్లాకు చేరి వున్నది. అవతల గట్టున కొన్ని తూర్పు గోదావరిజిల్లా గ్రామములుకూడా కలవు. ధాన్యపు కంట్రోలు ఆర్డరుప్రకారం ఆ గ్రామస్తులు తునినుండి నదిదాటి వారి గ్రామములకు బియ్యము విరైరా దిగుమతులు తీసికొనిపోవుటకు వీలులేదు. కనుక ఆ గ్రామస్తులు స్థానిక డిప్యూటి కలక్టరు శ్రీ కృష్ణస్వామి పిళ్లెగారి యొద్దకు రాయబారములు రాగా, వారు తుపజల్లి నూరుబస్తాల బియ్యము ఆ గ్రామము పంపించి అమ్మించిరి. తరువాతకూడా వారికి బియ్యము సరఫరాచేసే మార్గము ఏర్పాటు చేయుటకు గవర్నమెంటుకు వ్రాసినారు.

భీమవరంలో ధాన్యంకొనుగోలు

జూన్ 1:— యిచ్చట స్థానిక గ్రెయిన్ పర్చేసింగు ఆఫీసరు శ్రీ పి. యతిరాజుగారు కటువు ప్రదేశములకు రవాణా చేయుటే నిమిత్తము గత వారములో భీమవరము మిల్లు యజమానులవద్ద ఒకలక్ష మణుగుల పచ్చిబియ్యమును పేటపాడు, చిలకలపాడు గ్రామములలోని రైతులదగ్గ 7000 బస్తాల ధాన్యమును కొనిరి.

కృష్ణాజిల్లా ఆహారసభ

బెజవాడ, జూన్ 1:—

ప్రస్తుతం ఏర్పడిన ఆహారసమస్యను గురించి చర్చించి కృష్ణాజిల్లాలో ఆహారకమిటీని ఏర్పరచటానికిగాను ఆహారసభ యీనెల 2 వ వారంలో జరుపటానికి ప్రయత్నాలు జరుగుచున్నాయని కృష్ణాజిల్లా రై. సం. కార్యదర్శి వ్రాయుచున్నారు.

తెనాలితాలూకా హైస్కూళ్లు

తెనాలి, జూన్ 1:—

ఈ హైస్కూళ్లు పూర్వవిద్యార్థి వార్షికోత్సవము శ్రీ లక్కరాజు బసవయ్య బి. ఏ బి ఎల్. గారి అధ్యక్షతను నిన్న జరిగినది. తాలూకా హైస్కూళ్లు పాలకవర్గమునకు యీసంఘమునుండి శ్రీ పుచ్చా లక్ష్మీనారాయణశాస్త్రిగారు ప్రతినిధులుగా నెన్నుకోబడిరి. విద్యార్థి సంఘమునకు ఈ క్రిందివారు నూతన కార్యవర్గ సభ్యులుగా నెన్నుకోబడిరి. సోమయాజుల కాయజరావు బి. ఏ. బి. ఎల్. పి. కె. కోటయ్య నాయుడు, చదలవాడ నాగేశ్వరరావు, ప్రభల సీతారామశాస్త్రి, కాకుమాను సీతారామస్వామి, ఎల్. ఎస్. తిలక్, ప్రభల చంద్రశేఖరశర్మ, కొండముది రామలింగేశ్వరశర్మ కొమ్మూరు కాశీవిశ్వనాథం శెట్టిగార్లు రాత్రికి అనార్కలీ నాటకప్రదర్శనము జరిగెను. (స్వ. వి.)

కడప మునిసిపలుసంఘం

కడప, జూన్ 2:—

నేటి మొదటివారములో గవర్నరు గారు ఈ పట్టణమునకు వచ్చెదరు. అందులకు కడప మునిసిపల్ ప్రత్యేకసమావేశములో నోట్లు చక్కగా మరమ్మతుచేయవలెనను తీర్మానము ఆమోదింపబడినది. రావు నాథోజీ పి. శేషయ్యశెట్టి గారు అధ్యక్షతవహించిరి. (స్వ. వి)

పాముదుర్తి హత్యకేసు

ముద్దాయిలు నెపన్సుకు కమిట్ చేయబడిరి

పెనుకొండ, మే 31:—

ఈ తాలూకా పాముదుర్తి గ్రామమున, జనవరి 18 వ తేదీ సూర్యనారాయణరెడ్డి బి. ఏ. గారి పార్టీవారికిని, శ్రీ వెంకటరెడ్డిగారి పార్టీవారికిని, కల్లంగడియొద్ద జరిగిన దొమ్మిలో శ్రీ సూర్యనారాయణ రెడ్డిగారి పార్టీకిచేరిన ఎద్దులప్పగారి నారాయణ అను వ్యక్తినికి హృదయములో బాకుపోటు తీవ్రముగా తగిలినందున, 20-1-43 వ తేదీ పెనుకొండ గవర్నమెంటు వైద్యశాలయందు అతడు మరణించెను. పైసందర్భమున, పాముదుర్తి పోలీసువారు వెంకటరెడ్డి పార్టికిచేరిన పసుపులేటి కోనప్ప, మస్తానప్ప, అంజినప్ప అను ముగ్గురిని అరెస్టుచేసి వారిపైన సెక్షన్ 302 ఐ. పి. సి. క్రింద సైమనరీ సబ్ మేజస్ట్రేటుగారి కోర్టులో కేసు దాఖలు చేసియుండిరి.

పై కేసు సుమారు 5 నెలలుగా విచారణ జరిగి, ముద్దాయిలు దోషులని నమ్మి, సబ్ మేజస్ట్రేటు శ్రీ యన్. నారాయణస్వామిగారు 29-5-43 వ తేదీన, వుత్తర్వు చేయుచూ, 1 వ ముద్దాయి అంజినప్పపై 302 ఐ. పి. సి. క్రిందను, 2 వ ముద్దాయి మస్తానప్పపై 302, 109 ఐ. పి. సి. ల క్రిందను, 3 వ ముద్దాయి కోనప్పపై సెక్షన్ 302, 109 మరియు 324 ఐ. పి. సి. ల క్రింద చార్జీలు పెట్టి అనంతపురం జిల్లా పెనుకొండకోర్టుకు కమిట్ చేసిరి.

ప్రాసిక్యూషన్ పక్షమున 24 మంది సాక్షులు నిచారించబడిరి. ముద్దాయిల పక్షమున శ్రీ ఆర్. కృష్ణశాస్త్రి బి. ఏ. బి యల్. (మదనపల్లి బార్) వాదించిరి. ప్రాసిక్యూషన్ పక్షమున శ్రీ కె. జి. వెంకటరావుగారును, మరియు శ్రీ శ్రీనివాసరెడ్డిగారును వాదించిరి. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభ

శ్రీ పండ్రంగి కేశవరావుగారి కిట్లు వ్రాస్తున్నారు:

1941 మొదలు 1943 వరకు కృష్ణాజిల్లా హిందూ మహాసభకుగాని బెజవాడపట్టణ సభకుగాని, ఆంధ్ర రాష్ట్రీయసభకు గాని చందాలు చెల్లించినవారిసంఖ్య చాలాస్వల్పము. విరాళములు ఇచ్చినవారు గాని రాష్ట్రీయ చందా చెల్లించినవారుగాని 1943 మార్చి వరకు 25 మందికంటె ఎక్కువమంది లేరు. జిల్లా ప్రాథమిక మెంబర్ల పుస్తకములు ఈ జిల్లావి ప్రాతవి దొరకనేలేదు.

అందునే ఈ జిల్లాకొరకు క్రొత్తపుస్తకములు రాష్ట్రీయసభ ప్రచురించినది. ఏ జిల్లాకు కావలసినా వెయ్యిమంది 0-4-0 సభ్యులను చేర్చుటకు వలయు పుస్తకములు 6—0—0 పంపుతే నేను పంపగలను. రాష్ట్రీయ సభ్యత్వము రూ 1-0-0 పండ్రెండు వేలమంది జిల్లా సభ్యులను పండ్రెండు వందలమంది రాష్ట్రీయసభ్యులను ఆంధ్ర రాష్ట్రంలో చేర్పించవలెనని నాకు కోరిక కలదు.

రాష్ట్రీయసభయొక్క అగ్రసైజింగుకార్యదర్శులు ఎస్. నారాయణాచార్యులుగారు, ఈసంపాటి రంగాచార్యులుగారు ఈ విషయమై తగుకృషి చేయగలరు.

పశ్చిమకృష్ణాజిల్లా హిందూమహాసభ

బెజవాడ, మే 30:—

మే 29 వ తేదిన రాష్ట్రీయసభ ఆఫీసులో నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. ఈ క్రిందివారు ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు :— పర్వతనేని చినకామయ్యగారు, ఈడుపుగల్లు.

ఉపాధ్యక్షులు:—1. లక్కల గంగాధరరావునాయుడుగారు కొండపల్లి, 2 కంగరాజు కృష్ణమోహనరావుగారు బెజవాడ

కార్యదర్శి:—నర్రా వెంకట్రామయ్య చౌదరిగారు బి. ఏ. బెజవాడ.

కమిటీ మెంబర్లు:—1. ఈపంపాటిరంగాచార్యులుగారు మైలవరం, 2. సుందర వెంకటప్పయ్య చౌదరిగారు బెజవాడ, 3. కడియాల సుబ్బయ్యచౌదరిగారు బెజవాడ, 4. అన్నవరపు సుబ్బారావుసుప్తగారు బెజవాడ, 5. జగన్నాథరావు జగ్గయ్యపేట.

బెజవాడపట్టణ హిందూమహాసభ

అధ్యక్షులు : అకిళ్లూరి రామనాథచౌదరిగారు. ఉపాధ్యక్షులు: 1. సయ్యగు అప్పలస్వామిగార, 2. గుంటూరు రాజుగారు. కార్యదర్శులు: 1. చామర్తి శోభనాచలపతిగారు, 2. రాంపిళ్ళ నాగేశ్వరరావుగారు. కమిటీ మెంబర్లు: 1. [illegible] రామచంద్రరావుగారు, 2. గోపర్తి వెంకటేశ్వర్లుగారు, 3. బయిన వీరరాఘవరావు సుప్తగారు, 4. మారెం కనకయ్యనాయుడుగారు, 5. డి. శేషగిరిరావుగారు, 6 సోమవాడ జల్లటూరుగారు, 7. వెదకూరి వీరయ్య చౌదరిగారు. (స్వ. వి)

శ్రీ॥ శ్రీ॥ వింజమూరి భావనాచార్యులుగారు

దేశభక్తుని ప్రశంస

శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారిట్లు వ్రాస్తున్నారు:—

కీర్తిశేషులైన శ్రీ వింజమూరి భావనాచార్యులుగారు ఆంధ్రదేశములో పేరుపొందిన వ్యక్తి. స్వయంకృషివలన వృద్ధిగాంచిన వ్యక్తి. కేవలము స్వప్రయోజనమే చూచుకొనక జనోపయోగములగు ఉద్యమములందు పాల్గొనుచుండిరి. జాతీయోద్యమ మందును సంఘ సంస్కరణోద్యమ మునందును విశేషముగ శ్రద్ధ వహించుచుండిరి. ఆంధ్రోద్యమప్రారంభమున ఆంధ్ర మహాసభకు సంయుక్త కార్యదర్శిగానుండి ఆంధ్రోద్యమమునకు బహుదమొసంగిరి. కొంతకాలము గుంటూరు పురపాలక సంఘ సభ్యులుగా నుండుటయేగాక అధ్యక్షులుగానుండి సమర్థతతో కార్యములు నిర్వహించిరి. ప్రజోపయోగ కార్యములను సాగించబూనిన యుద్యమములకు దారిచూపుచుండిరి. ఇట్లు ఉపయుక్తమగు జీవితమును చిరకాలము గడపి వృద్ధాప్యమున సహితము మహోద్యమములయందు శ్రద్ధమానక కాలము జరిపి పరిపక్వమై నెట్టునుండి తనంతన నేల వ్రాలిన పండువలె జీవితము చాలించిన భావనాచార్యుల గారి మరణమునుగూర్చి చింతింపనివారు ఉండరు. వారి ఆత్మకు శాంతి ప్రసాదింప పరమేశ్వరుని వేడుచు వారి కుటుంబమువారికి నాహృదయపూర్వకమగు సానుభూతిని ఇందుమూలకముగా ప్రకటించుచున్నాను.

మద్యపాననిషేధచట్టము క్రింద నేరము

కడప తాలూకాలో 14 గురి అరెస్టు

కడప, జూన్ 2:—

కడపతాలూకా కొండాయపల్లె గ్రామములో ప్రొహిబిషన్ ఆఫీసరుగారైన శ్రీ పి. ఎల్. నారాయణస్వామి నాయుడుగారును, సబ్ ఇన్ స్పెక్టరుగారైన అబ్దుల్ రహిమాన్ సాహెబ్ గారును సుమారు 150 గ్యాలనుల వాష్ (పులిసిన నీరును) 15 గ్యాలనుల డొంగ వంటసారాయియును పట్టుకొని కడప పోలీసుస్టేషనుకు తెచ్చిరి. ఈ సందర్భములో 14 మందిని పోలీసువారు అరెస్టుచేసియున్నారు.

వైరులస్థితి

ఈ జిల్లాలంతయు ఇప్పుడు సేద్యములు చేసుకొనుటకు అనుకూలముగా వర్షించినది. కొన్ని చెరువులు, గుంటలు కూడ నిండినవి. రోహిణీకార్తెయొక్క ఎండ తీవ్రత చాలా నట్టుకు తగ్గినది. మరలా రెండుమూరులు సకాలములో వర్షము లభించునెడ పైరు చక్కగా ఫలింపవచ్చునని రైతులు ఆశించుచున్నారు. (స్వ. వి.)

బావట్లలో వితంతు వివాహ సహాయక సంఘము

తెనాలి, జూన్ 1:—

బాపట్లలో 29-5-43 న సాయంకాలపై సంఘ కార్యాలయంలో శ్రీ గెల్లి ఆదిశేషుగారి అధ్యక్షతను సంఘ సాధారణ సభ్యుల సమావేశము జరిగి ఇప్పటినుండీ సంఘము పక్షమున సవర్ణహిందూ వితంతు వివాహములను గావించుటకును, విరివిగా సభ్యులను చేర్పించుటకును ఈ క్రింది వారిని తాత్కాలికముగా కార్యవర్గ సభ్యులుగా యెన్నుకొనిరి. అధ్యక్షులు శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీ సంబూరి పిచ్చయ్య, సహాయకార్యదర్శులు శ్రీ యడ్లపాటి రాఘవయ్య, శ్రీ బూదాటి ఆదెయ్య, శ్రీ వేముల మనోహరరావుగార్లు వితంతు వివాహావశ్యకతను గురించి శ్రీ గుడిపల్లి వెంకటప్పయ్యశాస్త్రిగారు ఉపన్యసించిరి. (ఒ. వి.)

రాయలసీమ కరువు నిధి

మే 30 తేది ఒకవిలేఖరి రామచంద్రపురమునుండి ఒకవిలేఖరి ఇట్లు వ్రాస్తున్నాడు:—

ఈ తాలూకా రైతు ప్రచారదళంవారు సీ సెటిల్‌మెంటు రెట్లు భాగాకు పన్నుచట్టం ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం వారు కోరినట్లు సవరించాలని, గోదావరి ఆనకట్టపై వైనున్న ఇనుపమెట్లు త్రవ్వించాలని ప్రచారంచేశారు. రాయలసీమ కరువునిధికిరు 139 రాష్ట్ర రైతు సంఘంవారికి పంపించారు. (స్వ. వి.)

బళ్లారి పురపాలకసంఘము

బళ్లారి, జూన్ 1:—

నిన్న సాయంత్రము జరిగిన సమావేశములో, కాన్సిలువారి అధికారమును కార్యనిర్వాహకవర్గమునకు అప్పగించుటకు నిరాకరించుచు తీర్మానింపబడెను. శ్రీ కె. అబ్దుల్ రవూఫ్ గారు అధ్యక్షతను వహించిరి.

శనివారం మధ్యాహ్నము కార్యాలయము మూయుట కంగీకరింపబడెను. (స్వ. వి)

ఆంధ్ర మహాసభ కార్యవర్గ సమావేశము

బెజవాడలో 6 వ తేది జరుగును

రాయలసీమ క్షామనివారణకై ప్రత్యేక సమావేశం

బెజవాడ, జూన్ 1:—

మహాసభ కార్యదర్శి ఇలా వ్రాస్తున్నారు.

ఆంధ్ర మహాసభ కార్యనిర్వాహకవర్గ సమావేశము 6-6-43 వ తేదీన ఆదివారము మధ్యాహ్నము 2 గంటలకు బెజవాడ రామమోహన లైబ్రరీలో జరుగును.

రాయలసీమలో కరువుబాధ తగ్గించుటకుగాను వెంటనే సెంట్రల్ అండ్ డిస్ట్రిక్టు రిలీఫు కమిటీలను యేర్పాటుచేసి చేయవలసినంతవరకు సామ్మూ ప్రోగు చేయుట ధాన్యము బట్టలు మొదలగునవి వసూలు చేసియు, అవసరమగు వైద్యసహాయము పంపించియు యితరవిధముల తోడ్పడుట మున్నగు విషయమునుగూర్చి సంప్రదించి నిశ్చయించుటకే యీ సభ ప్రత్యేకముగ ఏర్పాటు చేయబడినది. కాబట్టి కార్యనిర్వాహకవర్గ సభ్యులందరును ఈ సమావేశమునకు తప్పక హాజరు కాగలందులకు కోరుచున్నాను.

ఆంధ్రమహాసభలో సభ్యులైన మన కాకపోయినను ఆంధ్రసంస్థలన్నియు మన ఆంధ్ర ప్రముఖులందరును కలసి పనిచేసినచే గాని అతిపవిత్రమగు నీ మహాత్కార్య భారమును తగురీతిని నిర్వహింపజాలము. కాబట్టి ఆంధ్ర ప్రముఖులను ఆయాసంస్థల ప్రతినిధులుకూడ యీ సభకు హాజరై తగు సలహాలను యిప్పించ కోరుచున్నాను.

సత్తెనపల్లి తాలూకా యువజన సభ

పెదకూరపాటిలో జూన్ 10, 11 వ తేదీలలో సత్తెనపల్లి తాలూకా యువజన సంఘ ప్రతినిధుల సభ జరుగును. ఈ సందర్భంలోనే వైజ్ఞానికప్రదర్శనం జరుగును.

* * *

ఒంగోలుతాలూకా యువజనసంఘం

ఒంగోలు, మే 31:—

ఒంగోలుతాలూకా యువజనసంఘ ప్రతినిధి సమావేశం మే 28, 29 తేదీలలో పమిడిపాడు గ్రామంలో మాదాల నారాయణస్వామి అధ్యక్షతక్రింద జరిగినది. ప్రతినిధులు 10 గ్రామాలనుంచి వచ్చారు.

కాంగ్రెసు నాయకులను విడుదలచేసి, జాతీయప్రభుత్వం వెంటనే యీర్పరచినదిగా తీర్మానించారట. (ఒ. వి)

శ్రీ బాచన సుబ్బారావుగారు

తెనాలి, జూన్ 1:—

డిటెన్యూగా నేటివరకు తెనాలి సబ్ జైలులోనున్న శ్రీ బాచన సుబ్బారావుగారిని నిన్నటిరాత్రి రాయవేలూరు జైలుకు తీసికొని వెళ్లిరి. (స్వ. వి.)

ఆంధ్రదేశ వార్తలు

బరంపురం

మే 31:— సుంకరాపల్లి వీధిలో గత రాత్రి 10 గంటలకు అగ్నిప్రమాదము సంభవించి పదియిండ్లు కాలిపోయెను. ఎ. ఆర్. పి. వారి సహాయంతో మంటలు ఆర్పివేయబడెను. (స్వ. వి.)

సూళూరుపేట

జూన్ 1:—హైదరాబాదు కోఆపరేటివు బ్యాంకు ఉద్యోగస్థులైన శ్రీ సుందరవరదాచారిగారి కుమార్తెను, పి. వి. రాజగోపాలునుగారి కిచ్చి వివాహము చేసిరి. (స్వ. వి.)

తాడేపల్లిగూడెము

జూన్ 1:— దొంగతనముల్ల అప్పారావుపేటలో, నల్లమోలు నారాయణరావుగారింట్లో 1000/- కిమ్మతుగల నగలన్నూ, కడకల్లుగ్రామములో సీమకుర్తి విశ్వనాథంగారింట్లో 500/- వస్తువులన్నూ పోయినవి. (స్వ. వి)

కాజ

మే 30:— మే 29 తారీఖున కృష్ణాజిల్లా గీరితాలూకా కాజగ్రామములో శ్రీ రామిరెడ్డి కాజిరెడ్డిగారి కుమారుడు సూర్యనారాయణరెడ్డిగారు తమ తల్లిగారైన గంగమ్మగారి పేర సుమారు రు. 4200 ఖరీదుచేయు భూదానమును కొని దానిని ధర్మసత్రముగా స్థాపించినారు. (ఒ. వి.)

గుంటూరు

మే 31:—గుంటూరునుండి బదిలీకాబడిన శ్రీయుత జి. చంద్రశేఖరం, డెప్యుటి కిస్ట్రార్ (సహకార సంఘముల) గారికి గుంటూరు పురప్రముఖులు నిన్న కొప్పటేకిటి వీడ్కోలునిరి. శ్రీయుత పొత్తూరి వెంకటప్పయ్య పంతులుగారు శ్రీయుత చంద్రశేఖరముగారు పౌరుల కొనరించిన సేవను గూర్చి ప్రశంసించుచు మాట్లాడిరి (స్వ. వి.)

మదరాసు రేడియో

(4-6-1943)

మదరాసు 1. 211 మీటర్లు. ఉదయం: 7-30 గం. స్వరతం. 7-40 గం. రికార్డులు. 7-50 గం. తెమిళమున వార్తలు. 8-0 గం. రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-30 గం. యం. ఆర్. గణేశన్ (గాత్రం) 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. రేడియోమహిళామండలి (తెలుగు) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-40 గం. రికార్డులు. 2-0 గం. తెమిళమున వార్తలు. 2-5 గం. రికార్డులు. 2-10 గం. యం. ఆర్. గణేశన్ (గాత్రం) 2-30 గం. విద్యావిషయిక ప్రసారం. 3-0 గం. రికార్డులు. 3-30 గం. ముగింపు.

సాయంకాలం: 4-30 గం. సి. యస్. రాజరత్నం (గాత్రం) 5-0 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-30 గం. ఏ. యస్. చంద్రశేఖరయ్య (వీణ) 6-15 గం. రికార్డులు. 6-30 గం ఆంగ్లమున వార్తలు 6-40 గం. వాణిజ్యవార్తలు. 6-45 గం జంత్రసమ్మేళనం. 7-0 గం. సి. యస్. రాజరత్నం (గాత్రం) 7-35 గం తెమిళమున వార్తలు. 7-45 గం. తెమిళమున ప్రసంగం. 8-0 గం. ఏ. యస్. చంద్రశేఖరయ్య (వీణ) 8-20 గం తెమిళ నాటిక. 8-45 గం. రుక్మిణి రాజగోపాలన్ (గాత్రం) 9-15 గం. స్థానిక ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 10-0 గం. నుండి 10-30 గం. వరకు మదరాసు 2 లో వలె. 10-30 గం. ముగింపు.

మదరాసు 2. 48 78; 41-27 మీటర్లు. ఉదయం: 7-30 గం. నుండి 7-40 గం. వరకు మదరాసు 1 లో వలె. 7-40 గం. తెలుగులో వార్తలు. 7-50 గం. రికార్డులు. 8-0 నుండి 9 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. నుండి 2 గం వరకు మదరాసు 1 లో వలె. 2 గం. రికార్డులు. 2 5 గం. తెలుగువార్తలు. 2-10 గం. నుండి 3-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 3-30 గం. ముగింపు.

సాయంత్రం :4-30 గం నుండి 6-15 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-15 గం. మళయాళంలో వార్తలు 6-22 గం. కన్నడమున వార్తలు. 6-30 గం నుండి 7-0 గం. వరకు మదరాసు 1 లో వలె. 7-0 గం. యుద్ధవిమర్శ. (తెలుగు) 7-10 గం. గ్రామీయుల కార్యక్రమం (తెలుగు) 7-45 గం. నుండి 9-20 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-20 గం. విరామం. 9-30 గం. రికార్డులు. 10-0 గం. రుక్మిణి రాజగోపాలన్ (గాత్రం) 10-30 గం. ముగింపు

వెనుకొండ

మే 31: — నిన్నటిదినం స్థానిక ఆనందాశ్రమ యాజమాన్యమున ఆశ్రమ కార్యదర్శి శ్రీ॥ జానకిరామశర్మ బి ఎ. బి యల్ గారి గృహమందు యజ్ఞసభ జరిగెను. తెనుగు పండితులగు ఉభయభాషాప్రవీణ శిరోమణి సముద్రంనరసింహశాస్త్రులు గారు- "మానవజన్మము-దైవభక్తి" అను విషయమును గురించి యుపన్యసించిరి. (స్వ. వి.)

ఏలూరు

మే 31: — ఏలూరు తాలూకా యువజన సంఘ కార్యదర్శి సమావేశము తాలూకా యువజన సంఘ ఆఫీసులో యీవాళ జరిగింది. తాలూకాలో కొత్త సంఘాలు ఆర్గనైజుగుత్తా మాణిక్యాలరావు యువజనుల నేదుర్కొంటున్న సమస్యలనుగురించి ఉపన్యసించిరి. తాలూకా యువజన మహాసభ ఆగస్టు నెలలో పెదపాడు ఫిర్కాలో జరుపడానికి నిర్ణయించబడెను. (ఒ వి)

మదరాసు ధరలు

పేరుసెనగ

మద్రాసు, జూన్ 3:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం పెషిపప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	89-0-0	90-0-0
పేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం		స్టాకులేదు
ఎక్సుపెల్లర్		182-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి		17-8-9
అముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు		
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం		220-0-0

వక్కర

కొచ్చిన్	44-8-9	44 12-9

విదేశధరలు

లండను వెండి బంగారు

	లండను, జూన్ 2:— కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
టౌన్సు బార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండన్ సత్తురేకులు

	లండను, జూన్ 2:— వెనుకటి ధర	నేటిధర
ఇంగ్లీషు సత్తురేకులు (ఇంగాట్సు)		
,, ,, పౌ	261¼	261¼
మలాంచేసిన డోరియా రేకులు (యస్. ఒ. బి. బొంబాయి) పౌ	25⅝	25⅝

లండను మారకము

తంతెమీద	లండను, జూన్ 2:— కడపటి ధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.03¼	4.03¼
,, మాడ్రిడ్	40.8	40.8
,, మాంట్రీల్	4.43/4.47	4 43/4.47
,, బరక్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

లండను ధాన్యాలు

	లండన్, జూన్ 2:— వెనుకటిధర	నేటిధర
అవిశెగింజలు టన్ను 1-కి	జూన్-జూలై	
,, ,,	22-10-0	22-10-0
అవిశెగింజలు బొంబాయి (లండన్)		
,, ,, నామకం పౌ	38-10-0	38-10-0
అవిశెగింజలు కలకత్తా టన్ను 1-కి		
,, ,,	32-15-0	32-15-0
కుసుమగింజలు ,,	34-0-0	34-0-0
ఆముదపు గింజలు		
,, బొంబాయి	40-0-0	40-0-0
,, కలకత్తా	40-0-0	40-0-0

కోరమాండలు వేరుసెనగపప్పు మరతో ఒలిచింది టన్ను 1-కి

పశ్చిమ కోస్తాసరకు	పౌ 43-0-0	43-0-0
తూర్పుకోస్తాసరకు	పౌ 42-10-0	42-10-0

అవిశెనూనె లండన్ మార్కెటు

అవిశెనూనె (చమురుమాత్రం)

లండన్ హండ్రెడ్ వెయిటు)	46/6	46/6

కేంద్ర శాసనసభాసభ్యత్వమునకు ఎన్నిక

తేదీ 5—6—43 శనివారం

కాంగ్రెసు అభ్యర్థి

గద్దె రంగయ్యనాయుడుగారికి

మీ వోటు నివ్వండి.

మఱచిపోవద్దు; ఆనాడు విధిగా పోలింగుస్టేషనుకు దయచేసి, మీ వోటు నివ్వండి.

.....ఈ స్థలము, కాంగ్రెసు అభిమానుల విరాళము.....

మెన్సు కర్మధారణంవల్లగాని, చేర మూరణంవల్లగాని దీర్ఘరోగులనుంచి, నిలిచిపోయిన ఋతుస్రావాన్ని, 'రిసుపవ స్త్రీని' (కవర్మెంటు రిజిస్టర్డు) ఒక్కరోజులో తిరిగి చేకూర్చుతుంది. రు 2/8, సంవత్సర నిరోధం- 'పర్వతి' శాశ్వతం వుండటానికి రు. 3/-, తాత్కాలికం రు. 1/8/-, వి. పి. 0-12-0.

Kaviraj. R. CHAKRAVORTY. Ayurvedsastri (A. M.) Bhowanipur. Calcutta.

స్టాకిస్టులు:—అప్పా కో, వైద్యబజారు, మద్రాసు

రు 250 లు బహుమతి

మీ భార్యగాని, భర్తగాని యెంత కఠిన హృదయులైనను, యీకవచం వాడిన, మీపాలొంగిపోదురు. దీనిని ధరించినవారికి, దుష్టగ్రహాల ప్రాబల్యంపోయి అన్నివిధాలయిన జబ్బులు, అపాయాలు, తప్పిపోయి, భాగ్యాపరీక్షల్లోను, వ్యాజ్యాలలోను, సర్వీసులోను, లాటరీలోను జయం చేకూరుచుండి. అంతేగాక శత్రువులభయం వుండదు. సంతాన ప్రాప్తికలుగుతుంది. ఒక రాగికవచం వెల రు. 1, 1-4-0 3 ఒకేసారి కొంటే రు. 3. వెండిదైతే రు. 1-15 0, బంగారుదైతే రు. 3-12-0. నెం. 5 స్పెషల్ రు. 5, పోస్టేజి అధికం.

సరా:—అది పని నెరవేర్చకపోయిన ఖరీదు వాపసుచేయబడును. ఇది బూటకమని ఋజువు చేయువారికి రు 2500 లు బహుమతి. 2 (2-79)

RISHI JOTISH ASHRAM,
(A. Pt.) PUTLIGHAR, AMRITSAR.

అఖిల భారత వాతావరణం

పూనా, జూన్ 3:—

(1) అత్యధిక (2) అల్పోష్ణములు (3) కడచిన 24 గంటలలో వానపడ్డ వివరాలు మే 30 వ తేదీ ఉదయం 8 గంటల వరకు లెక్కలు దిగువ ప్రకటింప బడియున్నది.

	(1)	(2)	(3)
అలహాబాదు	109	88	—
బొంబాయి	88	77	1.1
కలకత్తా	81	73	0.2
కాన్పూరు	106	80	—
కటకం	108	82	—
డార్జిలింగ్	67	58	—
ఢిల్లీ	104	70	0.1
జేకాబాదాన్	101	66	0 5
జకోబాబాన్	107	73	—
కరాచి	90	82	—
లాహోరు	107	71	0.1
లక్నో	104	78	—
మదరాసు	101	83	—
నాగపూరు	105	77	0.1
పాట్నా	95	82	—
పెషావరు	91	69	0 1
షిలాంగ్	—	—	—
సిమ్లా	75	51	0.9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 3 — 1-0 గం.

పవరను 1-కి (లోకు ధర)	61 0-0	
పవరను 1-కి (చిల్లర ధర)	61 4 0	
పెట్లా బంగారు (తులం	86-0 0	
గోల్డు మూసా తులము 1-కి	85-0-0	
సీమవెండి తులము 100-కి (కిడి)	127 0-0	
వెండి తులం 1-కి	1 4 6	

యం. యం. సి. [illegible]

మదరాసు, జూన్ 3:—

[illegible] యం. సి. [illegible] నిన్న పాయుత్రం [illegible] మయ్యెను. [illegible] పనెను.

నగరంలో నలుగురి అరెస్టు

కాంగ్రెసు అభ్యర్థిని బలపరచుటకు ఊరేగింపు పర్యవసానం

మదరాసు, జూను 2:—

కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీటి. ఆర్. గణేశన్ ఇంజనీరింగుకాలేజి విద్యార్థులు శ్రీ నారాయణరావు, గణపతి, చంద్రశేఖరరెడ్డి అనువారిని నేడు దయాహనన నుంగం బాక్కం హైరోడులో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గద్దె రంగయ్యనాయుడుగారి అభ్యర్థిత్వమును బలపరుచు ప్రకటనలతో సైకిళ్లపై ఊరేగిరను నేరమునకై సబ్ ఇన్‌స్పెక్టరు గారు అరెస్టుచేసిరి.

రాజధాని అయిదవ మేజిస్ట్రేటు శ్రీయుత కూర్మయ్యగారి కోర్టులో వారు హాజరు పరుపబడిరి.

ఒకటి రెండు నాలుగుముద్దాయిలు తాము నిర్దోషులనిరి. రెండోముద్దాయి నారాయణరావు తాను ఉద్బోధవాక్యాలు పలికిన విషయం నిజమే యనియు ఊరేగింపు అక్రమం అనేసంగతి తనకు తెలియదనియు చెప్పిరి.

ప్రాసిక్యూషను సాక్ష్యం కైకొన్నమీదట కేసును మేజిస్ట్రేటు శుక్రవారంనాటికి వాయిదావేసెను. ముద్దాయిలు చెరి రు 100 పూచీకత్తుతోను రూ 100లకు రెండు సెక్యూరిటీలతోను బెయిలుమీద విడుపబడిరి.

రాకపోకలు

మదరాసు, జూను 3:—

గౌ॥ వి. ఎస్. శ్రీనివాసశాస్త్రిగారు నేడుదయం పూనాకు వెళ్లిరి.

జె. బి. గ్రాంగారు రివెన్యూబోర్డు సభ్యులు నేడుదయం ఉదకమండలంనుండి వచ్చిరి.

ఉద్యోగుల మార్పులు

ఆర్. గిలెటిగారు రివెన్యూబోర్డుజాయింటు కార్యదర్శి ఒకనెల సెలవు పొందగబడిరి. వారిస్థానే టి. ఎం. వెర్గీసుగారు నియమింపబడిరి.

కార్పొరేషను స్పెషలు సభ్యుడు

శ్రీ ఏ. వి. రామన్‌గారు ప్రభుత్వ సానిటరీ ఇంజనీరు మదరాసు కార్పొరేషను స్పెషలుసభ్యుడుగా నీటిసప్లయి మున్నగు విషయాలు చర్చలందు పాల్గొనే నిమిత్తం నియమింపబడిరి.

అనాథశవాల అంత్యక్రియలకై గ్రాంటు

హిందూ అనాథశవాల అంత్యక్రియలకై ఒక శవానికి రూ 15 లు చొప్పున శ్రీధరరామ జెతానందుగారిచే నిర్వహింపబడు ఒక హిందూసంస్థకు కార్పొరేషను వారు గ్రాంటు నిస్తురు.

రాష్ట్రంలో ఆరోగ్యం

చెన్నరాష్ట్రమందు మే 22-వ తేదీతో అంతమయ్యేవారమునందు కలరావలన 349, స్ఫోటకంవలన 58, పాములు పంభవించెను. కలరా ఉత్తరాంధ్రులోను, స్ఫోటకం కడపజిల్లాలోను ఎక్కువగ నుంది.

రాకపోకలు

డి॥ బి॥ యం. సి. రాజాగారు నిన్న రాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి.

దొంగతనముగా గంజాయిని ఉంచుకొన్నందుకు శిక్ష

కొంగతనముగా తనవద్ద 486 తులముల గంజాయి గత ఆదివారము ఉంచుకొని యుండిన నేరమునకై జార్జిటౌను పేడారి యార్‌కోయిలవీధి వాస్తవ్యుడు శివస్వామి పిళ్లై అను వానికి రాజధాని రెండో మేజిస్ట్రేటు శ్రీ ఏ. దొరైరాజుగారు జార్జిటవును కోర్టులో 6 మాసాల కఠిన శిక్ష విధించిరి.

ఒక పాలవానికి శిక్ష

కూళైనివాని కన్నయ్య నాయుడు అనువాడు ఒక సానికి ఇన్‌స్పెక్టరు మరొక పాలవాని పరువులను పట్టుకొనిపోవుచుండెనా ఆటంకపరచి ముష్టిదెబ్బలు కొట్టెనను నేరమునకై రాజధాని మూడో మేజిస్ట్రేటు శ్రీ ఏ. జయరామ నాయుడుగారు ముద్దాయికి 6 మాసాల కఠినశిక్ష విధించిరి.

ఒక సంవత్సరంవరకు సత్ప్రవర్తనకు ముద్దాయినుండి పూచీకోరబడెను.

పాఠ్యపుస్తకాలు మార్చకూడదు

కాగితము కరువుగా నుండి క్రొత్త పుస్తకాలు అచ్చు వేయించుటకు ఎట్టి అనుకాశము లేనందున, విద్యాశాఖ డైరెక్టరుగారు యీ యేడు స్కూలు ఫైనలు తరగతులకు క్రొత్త టెక్స్టు పుస్తకాలు నిర్ణయించక, నిరుటివే ఉపయోగించాలని ఉత్తరువు చేసిరి. ఫీలియంతవరకు బ్రెయిలింగు స్కూళ్లలోను, యితర ప్రభుత్వ పాఠశాలలందు గూడ నిరుటి పుస్తకాలే వాడెదరు. ప్రైవేటు పాఠశాలలందుగూడ అట్లే చేయమని సూచన గావించిరి.

పచ్చి ఎరువులు

ఇండియాప్రభుత్వగ్రాంటు

మద్రాసు జూన్ 3:—

ప్రభుత్వవారి సస్యాభివృద్ధి కార్యక్రమము ననుసరించి పడమటి గోదావరిజిల్లాకరవల పూడి గ్రామమునందు పొలాలకు నీటి సౌకర్యానికు గాను రూ 85,500 ఖర్చుగల స్కీము మంజూరుచేయబడెను.

వ్యవసాయశాఖ డైరక్టరుగారు పేద రైతులకు పచ్చి ఎరువులకు రూ 2-0 విలువ వరకు ఉచితముగ పంచియిచ్చుటకు అధికారం కలిగియుండిరి. ఇపుడా పరిమితి రూ 2000 వరకు హెచ్చించిరి.

ఇందుకొరకై సగం ఖర్చుక్రింద ఇండియా ప్రభుత్వం రు రూ 24000 గ్రాంటు చేసిరి.

మదరాసుకి బియ్యము

నేడు మదరాసు నగరానికి పై జిల్లాల నుండి అధికారులు తెప్పించిన బియ్యము సరకు కొంత దిగుమతి అయింది. చిల్లర వ్యాపారస్థులకు కలక్టరుగారు యిచ్చినంతకన్న రెండింతలు జారీచేసిరి. కనుక బియ్యం గిరాకీ కొంచెం తగ్గింది.

ట్రిప్లికేను స్టోరుకి ఉప్పుడు బియ్యం కూడా నేడు వచ్చినవి.

సార్వభౌముని జన్మదిన బిరుదములు

సార్వభౌముని జన్మదిన బిరుదుల సందర్భమున యీ క్రిందివారికిగూడ 'రావుబహదూరు' బిరుదము లోసగబడెను.—

రా॥ సా॥ యస్. జ్ఞానేశ్వరరావుగారు పోలీసు డిప్యూటీ సూపర్నెంటు మద్రాసు, జె. కుప్పస్వామిచౌదరిగారు భూస్వామి గుంటూరు రా॥ సా॥ ఓ. విశ్వనాథరావుగారు పల్లికు ప్రాసిక్యూటరు నెల్లూరు. వి. టి. కృష్ణన్ గారు ప్రిన్సిపాలు మెడికలు కాలేజి మదరాసు, ఆర్. ఆదికేశవన్ గారు పల్లికు హెల్తు డైరెక్టరు, రా॥ సా॥ ఏ. సటుంబరావుగారు వర్తకుడు బెజవాడ, రా॥ సా॥ టి. వినాయక మొదల్యారుగారు కృష్ణాకలెక్టరు పర్వనలు అసిస్టెంటు, బి. తిరుపలరావుగారు వెలుక కింగ్ జార్జి ఆసుపత్రి సూపర్నెంటు విశాఖపట్నం, బి. యస్. బాలిగాగారు మదరాసు రికార్డు ఆఫీసు హ్యారేటరు బి సీతారామరావుగారు అడ్వకేటు మదరాసు.

మైసూరు ప్రభుత్వం ఆదాయం

6 కోట్లుకు పెరిగింది

అసెంబ్లీలో జడ్జెట్టుపై దివాను ప్రసంగం

మైసూరు, జూన్ 1:—

ప్రధానశిరోమణి శ్రీ ఎస్. మాధవరావు పంతులుగారు అధ్యక్షులై యున్నందువల్ల వారిస్థానే వ్యవహరిస్తున్న శ్రీ కె. వి. అనంతరామన్ గారు 1943 సం॥బడ్జెటును నేడు మైసూరుఅసెంబ్లిసభలో ప్రవేశపెట్టుచు తమ ఉపన్యాసంలో ఇల్లా చెప్పారు:—

గతసాలు మిగులు రూ 4 లక్షల 75 వేలు ఉంటుందని అనుకున్నాము. కాని అది 1లక్ష 7 వేలకు మించలేదు. ప్రస్తుత సంవత్సరం బడ్జెటు ఆదాయం రూ 474 లక్షల 55 వేలు ఖర్చు రు 478 లక్షల 4 వేలు అనీ అంచనా వేయబడినది. రివైజ్‌డ్ అంచనాప్రకారం రూ 588 లక్షల 43 వేలు ఆదాయంవచ్చునని అంచనా వేయబడినది. ఇందువల్ల రూ 113 లక్షల 93 వేలు హెచ్చు కనిపిస్తోంది.

ఆదాయ వివరాలు

భూమిశిస్తువల్ల రూ 4 లక్షల 25 వేలు అధికం వసూలుకాబడినవి. అడవుల క్రింద రూ 11 లక్షల మూడు వేల అధికం వచ్చింది. ఎక్సయిజు ఆదాయం రూ 11 లక్షల 32 వేలు అధికమైంది. ఆదాయపు పన్నుక్రింద రు 6 లక్షల రెండువేలు హెచ్చువచ్చింది. అగ్గిపెట్టెలపై అనుకున్నదానికంటే రూ 2 లక్షల 50 వేలు అధికం వచ్చింది. బంగారం క్రింద రూ 24 లక్షలు వస్తుందనుకుంటే కోటికి మించి వచ్చింది. రైల్వేల క్రింద అంచనాలకు మించి రూ 7 లక్షల 12 వేలు రాగలవు. పారిశ్రామిక సంస్థలవల్ల రూ 2 లక్షల ఒక వెయ్యి అధికముగా వచ్చేట్లుంది. మిగులు రెవెన్యూ రూ 1 లక్షల 4 వేలు.

1943-1944 అంచనాలు

1943-44 సాలుకు ఆదాయము రూ 600 లక్షల 93 వేలు ఉండునని అంచనావేయబడినది. ఇది మన సంస్థాన చరిత్రలో అపూర్వం. రూ 597 లక్షల రెండువేలు మాత్రమే మనం ఖర్చు పెడుతున్నాం. అందువల్ల మిగులు రూ 3 లక్షల 96 వేలు ఉండగలదు. మనం విధిస్తున్న అదనపు పన్ను పొగాకు క్రొవ్వు పదార్థాలపై పన్నులు మాత్రమే.

వ్యవసాయాభివృద్ధికి ఆహార సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చేయగలిగిన దంతయు చేస్తున్నారు. వయోజన విద్య వచ్చే సాలు ఒకలక్ష వచ్చించుచున్నారు విద్యకై మొత్తం ఖర్చు వచ్చేసాలున రూ 71 లక్షల 42 వేలు పెట్టుచున్నాము. 27 మాధ్యమిక పాఠశాలలను ప్రారంభించుచున్నాము.

జిన్నా వైఖరి

డా॥ మూంజీ విమర్శ

నాసిక్, జూన్ 1:—

డా॥ బి. యస్. మూంజీ గారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

గాంధిమహాత్ముని లేఖను ప్రభుత్వము వారు తనకు పంప నిరాకరించిన తరువాత జిన్నాగారొసంగిన ఇంటర్‌వ్యూలో ఆయన కృతఘ్నతను పల్లడించెను. మర్యాదలేకుండా మాట్లాడెను. గాంధిగారు మరల జిన్నాను కలసికొన బ్రయత్నించినందుకు హింసాసంఘమున కంతటికి అవమానము కలిగినది. విడుదల చేయించుకొనుటకు గాను మహాత్ముడు తన్ను జూడగోరెనని జిన్నాగారనుచున్నారు. జిన్నాగారు మహాత్ముని చూచినచో మర్యాదగా నుండెడిది. నాగరిక జీవనమునకు అనుగుణముగా నుండెడిది.

హిందూసంఘము కంతటికిని అవరసరముగా అవమానము కలిగినను, హిందూ మహాసభవారి అంగీకారములేనిది, ఒక్క మహాత్ముడు మాత్రము హిందూ మహమ్మదీయ సమస్యను పరిష్కరింపగలడని జిన్నా తలపరాదు. మహాత్ముడెంత గొప్పవాడైనను, ప్రజలకెంత ప్రేమాస్పదుడైనను, జిన్నాకు పాకిస్థాను నొసంగి బహూకరింపజాలడు పాకిస్థాను ఆశయము కేవలము భ్రమయని జిన్నాగారు గ్రహింపవలెను. ప్రభుత్వమువారు జిన్నాకు తోడ్పడ సిద్ధముగానున్నను, హిందూసభ మాత్రము యీరుపురితోను పోరాడుటకు వెనుదీయదు. హిందూ మహమ్మదీయ సమస్య జాతీయ పద్ధతులపై పరిష్కారము కావలసియున్నది ఇట్టి పరిష్కారమునకు తోడ్పడగలిగిన సంస్థ హిందూసభగాని కాంగ్రెసుకాదు.

బెంగాలు మహమ్మదీయ నాయకుని నిరసన

కలకత్తా, మే 31:—

ఖాన్‌బహదూరు షేక్ మహమ్మద్ జాన్ యమ్. యల్. సి. గారీ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

ఢిల్లీ ముస్లిమ్‌లీగు సభలో ముచ్చటించుచు సభా సరులహర్షధ్వానములకై ప్రతిష్టంభనమును తొలగింపతానను పేర పడుచుండెనని జిన్నాగారు చెప్పిరి. గాంధిగారికి గూడ ఈ ఉద్దేశ్యమే యున్నదో సరాసరి తన కెరుకకు ఉత్తరము వ్రాయడని అడిగెను. ఎంత తిట్టినను గాంధిగారు జిన్నాతో మాట్లాడదలచునని జిన్నాగారు తలచియుండలేదు. ఐనను గాంధిగారు కార్యదీక్షకలవాడుగా వున్నట్లే గతాభిప్రాయములనాలబెట్టి ప్రజలయందు గల ప్రేమచే జిన్నాను కలసికొనగోరుచు ఉత్తరము వ్రాసెను. కాని ఈ ఉత్తరమును లిన్‌లిత్‌గో ప్రభువు ఆపివేసెను. ఇట్టి ఉత్తరము నిలిపినచో వ్యవహారము తీవ్రమగునని జిన్నాగారు హెచ్చరించియుండుటచే జిన్నాగారికి అపరిమితమైన ఆగ్రహము కలుగునని మహమ్మదీయులందరు తలచియుండిరి.

కాని లేఖను నిరాకరించిన తరువాత జిన్నాగారు క్రుతిమార్చి గాంధీగారు పూర్తిగా లొంగినగాని సమావేశము జరుగదని చెప్పుట కేవలము హాస్యాస్పదము మాత్రమేగాక, 9 కోట్లమంది మహమ్మదీయుల నాయకుడనువానికి గౌరవప్రదము గూడ కాదు.

ప్రభుత్వమువారు ఉత్తరము నాపినను, హిందూమహమ్మదీయ సఖ్యత యేర్పడుటయే తన ఉద్దేశ్యమని జిన్నాగారు చెప్పుటలం నిజమగుచో ఆయన ఆగాఖాను ప్యాలెసుకు వెళ్లి, సమానప్రతిపత్తిపై గాంధిగారితో సంభాషణలు జరిపి, రెండుమతములవారి క్షేమమునకుగాను గౌరవప్రదమగు ఒడంబడిక చేసికొనవలసియున్నది.

చిన్న సంస్థానముల భవిష్యత్తు

రాజకోటలో సభ

రాజకోట, జూన్ 2:—

3, 4 వ తరగతులకు చెందిన సంస్థానములవారు నిన్న ఇచ్చట సభ చేసి, తాము ఆమోదించిన తీర్మానము యొక్క ప్రతిని రెసిడెంటుకు పంపిరి. తమ సంస్థానములకు సంబంధించిన సీక్రెటును నిర్ణయించి, ప్రకటించుటకు పూర్వము తమ వాదమును వివరించి చెప్పవలసిన కాళ మొసంగవలెననని సభవారు కోరిరి. పరిపాలనా సంబంధమగు కొన్ని వ్యవహారములలో తమ్మొక్క వర్గముగా సేర్పడనివ్వవలెనని ఈ సంస్థానములవారు కోరుచున్నారు.

విద్దపూరుజిల్లాకు సహాయం

కలకత్తా, జూను 2:—

విద్దపూరులోను, తుపానువల్ల నష్టపడ్డ యితరస్థలాలలోను సహాయ్యపనులను నిర్వహించుటకై 4 కోట్ల రూపాయల గ్రాంటును బెంగాలుప్రభుత్వం ఇండియాప్రభుత్వమును త్వరలో కోరునని తెలుస్తున్నది.

చైనా యుద్ధం:

జపాను సేనల ఉపసంహారణము

యాంగ్జీ ప్రదేశ యుద్ధఫలితం

చుంకింగు, జూన్ 2:—

హూపే రాష్ట్రంలో యాంగ్జీ నదికి దక్షిణమున నన్న చైనాసేనలపై ఇచాంగు ప్రదేశమునుండి దాడి సాగించిన జపాను సేనలు అచ్చటినుండి తమతమ స్థావరములకు వెనుకకు వచ్చెనని జపాను సైనిక ప్రకటన ఒప్పుకొనుచున్నది.

ఇచాంగుపై నిన్న బాంబులు వేసినది అమెరికను విమానములు. చైనీయుల ఫైటరు విమానములు వాటికి సహాయముగా పని చేసెను. ఈ ఫైటర్లు మూడు శత్రువిమానములను కూల్చినవి. ఇటీవల యాంగ్‌సీ క్వాను కనుమద్ద యుద్ధములో 3 వేల మంది జపానుసైనికులు మరణించినట్లెప్పుడు లెక్క తేలినది.

ఇచాంగుకు విమానరక్షణలేదు

జపానువారి చేతిలోనున్న ఇచాంగు పట్టుకొనుటకు చైనావారు త్రోసికొనివచ్చుచున్నారు. సోమవారం విమానదాడి ఫలితంగా ఇచాంగులోని శత్రువిమానాశ్రయము ధ్వంసమైనది. కాబట్టి ఈ పట్టణమునకు విమానరక్షణ యుండజాలదు.

నిన్న ఉదయం మరల చైనీయు విమానములు ఇచాంగునుండి 25 మైళ్ల దూరమునున్న ఇట్టూవరకు దాడి సాగించెను.

చాంగ్యాంగ, ఇట్టూలు చైనీయుల లక్ష్యములు

ఇచాంగుకు దక్షిణమునన్న చాంగ్యాను ఇట్టూలను పట్టుకొనుటకుగాను చైనీయులసేనలు ముందుకు వచ్చుచున్నవి.

విమాన దాడులలో మానవ దాక్షిణ్యం

పోపుగారి హెచ్చరిక

లండను, జూను 2:—

రోమన్ కాతలిక్కు క్రయిస్తవ జగద్గురువగు పోపుగారి జన్మదినోత్సవ సందర్భమున వారి అనుచర యాజకబృందము వారిని సందర్శించుటకై వెళ్లినప్పుడు పోపుగారిట్లు చెప్పిరి:—

దుష్ట సిద్ధాంతముల విష ఫలితములను నేడు అనుభవిస్తున్నాము. మానవులు చేసిన భ్రమప్రమాదాలు తిరిగి సంభవించకుండా చేయుటకై మనము సత్యాధారులమై శ్రేష్ఠ పూరితముగా ఆత్మస్వభావాలను ఖండించవలెను. యేసుక్రీస్తుయొక్క ప్రేమమయమైన వాక్యములనే మనము సంపూర్ణ విశ్వాసంతో అనుసరిస్తున్నాము. చిన్నరాజ్యాలు చాలా దుర్బలస్థితిలో ఉండుటవల్ల వాటి మీద కుదంతెత్తి ఆక్రమించడం అక్రమం. అంతర్జాతీయ ధర్మము ఇప్పుడు తృణీకరింపబడుచున్నది, యుద్ధ సైనికులు కాని జనులకూడా క్రూరంగా సంహరించబడుచున్నారు.

పోలెండురాజ్యం ఐరోపా ఖండానికి నాలా ఆధ్యాత్మిక విజ్ఞానమును వృద్ధిచేసియుండెను. కాని, యీ పోలెండు ప్రజలు చాలా క్రూరహింసల పాలైనారు. భవిష్యత్కాలములో పోలెండురాజ్యం తిరిగి క్రయిస్తవధర్మ పూరితమైన యూరోపుఖండంలో తలఎత్తుకొని తిరుగగలదు. మానవ నీతిధర్మములకు దయా దాక్షిణ్యములకు విరుద్ధమైన పనులుకూడా యీ యుద్ధంలో జరుగుచున్నవి. దౌర్జన్యం చెలరేగుచున్నది. కాని ధర్మయుగము రాగలదు.

అలెగ్జాండ్రియాలో ఫ్రెంచినౌక ఐచ్ఛికంగానే మిత్రమండలి చేరింది

వెస్టమిన్‌స్టర్, జూను 2:—

అలెగ్జాండ్రియాలో యుండిన ఫ్రెంచి నావికులకు ఆహారసప్లయి లేకుండచేయబడినందున లోబడవలసి వచ్చెనని విషీ రేడియోలో గావింపడిన ఆరోపణ పూర్తిగా అసత్యమని ప్రభువులసభలో యీవాళ క్రాన్బోర్ను ప్రభువు చెప్పెను. ఈ నావలు మిత్రదేశాల చేతుల్లోపడెనను ఆశయంతో జర్మనులు యిట్టి అసత్య ఆరోపణలను విషీ అధికారులచేయించుట బహుశా పురికొల్పియుండురని చెప్పిరి. అడ్మిరలు గాడ్‌ఫ్రేగారు ఆతన కాకావళముతో స్వంత యిష్టంపైనే మిత్రి మండలితో చేరినట్లు క్రాన్బోర్ను ప్రభువు తెలిపెను.

లెస్లిహావార్డు మరణం

లిస్బను, జూన్ 2:—

బ్రిటిషు సినిమానటులను లెస్లిహావార్డుగారు విమానము కూలుటవల్ల మరణించెనని అనుకొనుచున్నారు. లిస్బనుంచి ఇంగ్లండుకు వచ్చునపుడు జర్మనువిమాన మటకాయించినట్లు తెలియుచున్నది.

లండను, జూను 2:—

నేడుదయం బ్రిటనలో ఈస్టాంగ్లియాపైన జర్మను విమానాలు బాంబులు వేయుగా 10 మంది మరణించి యుందురు. ఒకజర్మను విమానము కూలినది.

రోష ద్వేషాలకు తావియ్యరాదు

స్మట్సు నేనాని హెచ్చరిక

కేప్‌టౌన్, జూన్ 2:—

కమ్యూనిస్టు భీతిని స్టాలినే చేతులారా పూనుపూనాడు. అని గతరాత్రి జరిగినపార్టీ రాలీలో స్మట్సు సేనాని చెప్పాడు.

"రష్యాలోనే అంతర్జాతీయ కమ్యూనిజాన్ని తుడిచిపెట్టాలని స్టాలిన్ విధానం" రష్యాలోని అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీని రద్దు చెయ్యటం మూలాన కమ్యూనిజం రూపం రష్యాలో చచ్చింది. ఇతర దేశాల్లోని అంతరంగిక వ్యవహారాల్లో రష్యా జోక్యంకలగజేసుకొని పనులు వేటిల్లోగూడా చెయ్యి చేసుకోదని నా విశ్వాసం. దక్షిణ ఆఫ్రికా రష్యాతో కలిమి కలిగియున్నది. గాపు ఇక్కడ కమ్యూనిజంవ్యాప్తికి అనుకూలవాతావరణం, అవకాశం ఏర్పడినదనటం అబద్ధం.

ఆఫ్రికానంతా ఏకముఖం చెయ్యాలని యూనియన్ ప్రభుత్వ సంకల్పం. ఇరుగు పొరుగు రాజ్యాలతో సన్నిహిత సంబంధం కలిగియుండాలని మా మనోరథం. దీనిపైనే ఆఫ్రికా భవిష్యత్తు ఆధారపడివుంది.

శాంతిస్థాపన

గత యుద్ధం ముగిసిపోయాక అమెరికా విడబడి దూరంగా ఉండటం పెద్దతప్పయింది. ఇకముందు ఇల్లాంటితప్పులు జరుగరాదు ప్రపంచంలోని మారణాస్త్రాలన్నీ ఒక అంతర్జాతీయసంస్థ పరంచేసి దాని కంట్రోలులో ఉండాలి. మానవకోటికి ప్రస్తుతం వచ్చినట్టి ఉపద్రవాలు రాకుండా హామీనిచ్చి అరికట్టాలి. శాంతిస్థాపనలో రోమన్ ద్వేషాలకు తావు ఇయ్యరాదు. మన పాతశత్రువులు నిరాయుధులయ్యేట్లు చూడాలి. దక్షిణాఫ్రికారాజ్యాలు వాటి వాటి రాజకీయ హోదాల పరిత్యాగంచకుండానే సంప్రదింపుల సంఘం ఒటి ఏర్పరుచుకొనే రోజు రాకతప్పదు, అని స్మట్సు చెప్పాడు.

ఘోర్టు సెంటుజార్జి గెజెటు

(1-6-43)

అట్టిగంగ అను ఫిల్ము మదరాసు రాష్ట్రములో ప్రదర్శింపరాదను నిషేధాజ్ఞను ప్రభుత్వమువారు రద్దుచేసిరి.

జూను 15 వ తేదీనుండి తూర్పు గోదావరి జిల్లాలో పోలీసు సబు డివిజనుల విభజన యీ దిగువ రీతిగ నుండును:—

పెద్దాపురం సబు డివిజనులో - పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రపురం సర్కిల్సు, భద్రాచలం సబు డివిజనులో - భద్రాచలం, రంపచోడవరం సర్కిల్సు.

జి. చంద్రశేఖరనుగారు, సెలవునుండి వచ్చాక నెల్లూరు జిల్లా కోఆపరేటివు డిప్టీ సూపర్నెంటుగ నియమింపబడిరి.

కుటుంబయ్యగారు ఆంధ్రమెడికలు కాలేజి ప్రొఫెసరు జూను 8 వ తేదీనుండి సెలవోజులు సెలవొసంగబడిరి.

పి. రత్నస్వామిగారు స్టాన్లీ మెడికలు కాలేజి అసిస్టెంటు జూను 1 నుండి 21 సెలవొసంగబడిరి.

మిసు కె. సి. కావేరమ్మగారు సెలవునుండి రాగానే మదరాసు గోషాస్పత్రిలో ఆర్. ఎం. ఓ. గ నియమింపబడిరి.

శ్రీమతి ఎన్. సుభద్రాదేవిగారు, ఆంధ్ర మెడికలుకాలేజి ట్యూటరుగ నియమింపబడిరి.

జి. తిమ్మారెడ్డిగారు విశాఖపట్నం నుండి కడప అసిస్టెంటు జిల్లాసర్జనుగ మార్చబడిరి

పి. వి. సుబ్బారెడ్డిగారు కడపనుండి కర్నూలుజిల్లా నంద్యాల ఆస్పత్రి సూపర్నెంటుగ మార్చబడిరి.

కె. ఎస్. అగస్త్యగారు నంద్యాలనుండి ఆంధ్రమెడికలు కాలేజి అసిస్టెంటు ప్రొఫెసరుగ మార్చబడిరి.

ఎం. సుబ్బారావుగారు గుంటూరు అసిస్టెంటుజిల్లా సర్జనుగ నియమింపబడిరి.

సి. రంగస్వామిరెడ్డి బళ్లారి అసిస్టెంటు జిల్లా సర్జనుగ మార్చబడిరి.

మదరాసు కమ్యూనికేషన్సు బోర్డు సభ్యులుగ రా॥ సా॥ సి. అప్పలస్వామి రెడ్డిగారు (రాజమండ్రి) రా॥ బా॥ వి. రఘునాథరెడ్డిగారు (చిత్తూరు) మరియిద్దరు దక్షిణాదినుండి నియమింపబడిరి.

మదరాసు విశ్వవిద్యాలయము పట్టప్రదానోత్సవము ఆగస్టు 26 వ తేదీన జరుగును.

"బ్రిటిషు ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్లుగారి హయాంలో జోద్పూరు అభివృద్ధి" యను ఇంగ్లీషు గ్రంథమును, "మహాపురుష" అను ఒరియా పుస్తకములో నున్న మహమ్మదు పటమును ప్రభుత్వమువారిచే నిషేధింపబడినవి.

బొంబాయిలో చక్కెర రేషనింగు

బొంబాయి, జూను 2:—

బొంబాయిలో జూను 7 వ తేదీనుండి చక్కెర రేషనింగు ప్రారంభమగును. పెద్దవారికి వారానికి 10 ఔన్సులు 12 వయస్సులోపు పిల్లలకు వారానికి 5 ఔన్సులు చక్కెర యివ్వబడును.

వేజీలు **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

1168

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లును, తెనుగుపదనామన వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

రక్త—దోషాంతక



రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, జీర్ణించిన మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.

6 ఔ॥ ప్యాకెట్టు రూ. 1—4—0
16 ఔ॥ ,, ,, 3—0—0

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.

డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్

సుల్తాన్‌బజారు, హైదరాబాదు (డక్కన్).

బ్రాంచి: ముకరంజాహిరోడు, వరంగల్.

GD/49



a very important point . . . . .

which every young man in India should carefully consider. The I. A. F. will train you as a Technician, which will enable you to help defend your country in War. In Peace you will assist in the industrialisation of India and help to make her a great and powerful Nation. In short the I. A. F. offers you a career with a future.

Age:—Between 18 and 38 years last birthday.

Education:—Matriculation or its equivalent.

Previous experience in a trade is a help, but is not essential.

Pay:—From Rs. 60/- rising to Rs. 265/-.

In addition there are free rations, clothing, medical attention, and accommodation.

If you prove in all respects suitable, you will be eligible at any time for appointment to Commissioned rank.

For full particulars apply to the nearest Technical Recruiting Office.

INDIAN AIR FORCE

BANGALORE : Cornwallis Barracks, Trinity Road.
BEZWADA : "Sorab Manor", Bunder Road.
COIMBATORE : Trichy Road.
MADRAS : Pudupet Lines, Mount Road P. O.
TRICHINOPOLY : Madura Road.
TRIVANDRUM : Bharat Building, Railway Station Road.

నమ్మకమైన మందులు "మలలకు"

లిక్విడ్ ఆఫ్ గులార్
4 ఔ॥ సీసా రు. 1-8-0
మధుమేహమునకు

జాంబోహెర్బన్‌పిల్స్
60 మాత్రలు రు. 2-0-0
వీర్యవృద్ధికి.

ఓజోవర్ధని
21 మాత్రలు రు. 1-0-0
తయారుచేయువారు
డా. జి. యెరుకలరెడ్డి అండ్ సన్స్,
ప్రొద్దుటూరు.
ఏజంట్లు:
డా. సి. నరశింహారెడ్డి, తాడిపత్రి.
,, ,, నరసయ్య, కడప.

రు. 60,000 ల విలువగల ఆభరణాలు యిచ్చి వేయబడుచున్నవి

మా న్యూగోల్డు అందరికి తెలియటానికి 6 తులాల న్యూగోల్డు, ఒకజత చెవిపోగులు, ఒకజత ఫాన్సీగాజులు, 2 ఉంగరాలు కాంపిల్సుకల సెట్టు పంపబడును. ఈ కన్‌సెషన్ తీసివేయకమునుపే ముందుగా వ్రాసుకొనుడు. ఈ బంగారం గీటురాతిపై అసలుబంగారం లాగే గీటుపడును. బంగారంతో కలియును. బొమ్మల క్యాటలాగు, పూర్తి వివరాలు ఉచితము. J (2-82)

NEW GOLD SUPPLY CO,
Halka No 22, (A. Pt.) Amritsar.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.